


www.aksharamtelugudaily.com RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం / తెలుగు దినపత్రిక

SUPHALA AKSHARAM

WEDNESDAY 4TH FEBUARY 2026 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 08 ISSUE : 304 COST : 3\- KHAMMAM, TELANGANA

బుధవారం 4 ఫిబ్రవరి 2026 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 305 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


## రాజ్యాంగాన్ని తొలగించడమే BJP లక్ష్యం: రేవంత్



# బీసీలకే పెద్దపీట

### మునిసిపల్ ఎన్నికల్లో అత్యధిక సీట్లను కేటాయించిన పార్టీలు

### ముగిసిన నామినేషన్ల ఉపసంహరణ పర్వం.. బరిలో అభ్యర్థులపై స్పష్టత



**హైదరాబాద్, ఫిబ్రవరి 3**
: మునిసిపల్ ఎన్నికల్లో ప్రధాన రాజకీయ పార్టీలన్నీ బీసీలకే అత్యధిక ప్రాధాన్యమిచ్చాయి. అధికార కాంగట?(స్రతోపాటు ప్రతిపక్ష బీఆర్ఎస్, బీజేపీ కూడా బీసీ సామాజిక వర్గాలకు పెద్దపీట వేశాయి. రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికలు జరుగుతున్న మునిసిపాలిటీల్లో వార్డులు, మునిసిపల్ కార్పొరేషన్లలో డివిజన్లకు అభ్యర్థులుగా సింహభాగం బీసీలనే ఎంపిక చేశాయి. అధికార కాంగ్రెస్ 53.71 శాతం సీట్లను బీసీలకు కేటాయించగా, విపక్ష బీఆర్ఎస్ కూడా దాదాపు అంతే శాతం (53.79)లో బీసీలను మునిసిపల్ పోరులో రంగంలోకి దించింది. ఇక బీజేపీ.. కాస్త తక్కువగా 49.89 శాతం సీట్లను బీసీలకు కేటాయించింది. మంగళవారం నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ ముగియడంతో ఆయా సీట్లలో తలపడే అభ్యర్థులెవరో తేలిపోయింది. బరిలో మిగిలిందెవరో స్పష్టత వచ్చింది.

# ట్రాక్టర్ బోల్తా.. నలుగురు కూలీల మృతి

### మృతుల్లో ఓ బాలిక, ముగ్గురు మహిళలు మరో ఎనిమిది మందికి గాయాలు



మల్లాపూర్, ఫిబ్రవరి 3
జగిత్యాల జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఓ ట్రాక్టర్ అదుపు తప్పి బోల్తా పడగా అందులో ప్రయాణిస్తున్న నలుగురు వ్యవసాయ కూలీలు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మరో ఎనిమిది మంది గాయపడ్డారు. మృతుల్లో ఒకరు 13 ఏళ్ల బాలిక కాగా మిగిలిన ముగ్గురు మహిళలు. స్థానికుల కథనం ప్రకారం.. జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలంలోని మొగిలిపేటకు చెందిన ఎర్రంశెట్టి గంగాధర్ అనే రైతు తమ గ్రామానికి చెందిన 10 మంది మహిళలు, ఇద్దరు విద్యార్థినిలను తోటలో పసుపు తీయడానికి మంగళవారం ఉదయం తన ట్రాక్టర్‌లో తీసుకెళ్లాడు. పని ముగించుకుని సాయంత్రం వారంతా అదే ట్రాక్టర్‌లో ఇంటికి తిరుగుప్రయాణమయ్యారు. అయితే, మొగిలిపేట శివారులో ప్రమాదవశాత్తు అదుపు తప్పిన ఆ ట్రాక్టర్ పక్కన ఉన్న పొలంలోకి దూసుకెళ్లి బోల్తా పడింది. ఈ క్రమంలో ట్రాక్టర్ ట్రాలీలో ఉన్నవారంతా దాని కిందే ఇరుక్కుపోగా స్థానికులు వారిని బయటకు

### కేసీఆర్ పై మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి


# తీవ్ర వ్యాఖ్యలు



నల్లగొండలో పర్యటించిన మంత్రి కొమటిరెడ్డి వెంకట్ రెడ్డి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఆయన వ్యాఖ్యల్లో తెలంగాణ కోసం ప్రాణాలను బలి ఇచ్చిన అమరులే నిజమైన జాతిపితలని, కేసీఆర్ దానిని ప్రతిస్థాపించలేదని తెలిపారు. "కేసీఆర్ తెలంగాణ జాతిపిత అయితే.. నేనూ జాతిపితనే" అని ఉత్సాహంగా ప్రకటించారు. తెలంగాణ కోసం సొంత పదవులను వదిలి, పార్టీ కోసం పోరాటం చేసిన తన కృషిని కూడా గుర్తుచేశారు.
మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రగతి
మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్

# తెలంగాణలో పెరుగుతున్న టైఫాయిడ్ మరణాలు..జాగ్రత్త !!

తెలంగాణ రాష్ట్రంలో టైఫాయిడ్ వ్యాధి ప్రాణాంతక వేగంతో విస్తరిస్తోంది. రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా ఇటీవల విడుదల చేసిన గణాంకాలు రాష్ట్ర ప్రజలను భయాందోళనకు గురిచేస్తున్నాయి. 2023లో దేశవ్యాప్తంగా నమోదైన 1,075 టైఫాయిడ్ మరణాల్లో, ఒక్క తెలంగాణలోనే 202 మరణాలు సంభవించడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. దేశ జనాభాలో కేవలం 2.5 శాతం మాత్రమే ఉన్న తెలంగాణ, టైఫాయిడ్ మరణాల్లో మాత్రం 19 శాతం వాటాను కలిగి ఉండటం గమనార్హం. ఉత్తరప్రదేశ్ తర్వాత దేశంలోనే అత్యధిక టైఫాయిడ్ మరణాలు నమోదవుతున్న రెండో రాష్ట్రంగా తెలంగాణ నిలవడం, ఇక్కడి పారిశుద్ధ్యం



# మేడారం జాతరపై తప్పుడు ప్రచారం..

### ఖండించిన సీతక్క

మేడారం జాతరను ఉద్దేశించి కావాలనే కొందరు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని మంత్రి సీతక్క తీవ్రంగా స్పందించారు. గతంతో పోలిస్తే ఇటీవలి కాలంలో అన్ని వర్గాల ప్రజలు జాతరకు హాజరవుతున్నారని ఆమె చెప్పారు. ఈసారి ఎక్కువ సంఖ్యలో ఉన్నత వర్గాల ప్రజలు కూడా జాతరలో పాల్గొన్నారని వెల్లడించారు. ఇది కొంతమందికి నచ్చడం లేదని వ్యాఖ్యానించారు. అందుకే ఉద్దేశపూర్వకంగా అపోహలు సృష్టిస్తున్నారని ఆరోపించారు.

ప్రజల ఐక్యతను జీర్ణించుకోలేక విమర్శలు
మేడారం జాతర అనేది గ్రామీణ ప్రజలకే పరిమితమని భావించిన కొందరు పూజారులు, పీఠాధిపతులు ఈ మార్పును జీర్ణించుకోలేకపోతున్నారని సీతక్క అన్నారు. ఊరుదేవుళ్ల జాతర అనే మాటలతో దాన్ని చిన్నచూపు చూడడం సరైంది



# లోయలో పడ్డ బస్సు.. ముగ్గురు మృతి..

### ఏడుగురికి తీవ్ర గాయాలు..

డెహ్రాడూన్, ఫిబ్రవరి 4: ఉత్తరాఖండ్‌లో ఘోర బస్సు ప్రమాదం చోటుచేసుకుంది. ఆర్టీసీ బస్సు లోయలో పడిన ఘటనలో ఐదుగురు ప్రాణాలు కోల్పోగా.. ఏడుగురు తీవ్రంగా గాయపడ్డారు. మంగళవారం ఉదయం డెహ్రాడూన్ జిల్లాలో ఈ విషాదం చోటుచేసుకుంది. సంఘటనకు సంబంధించిన వివరాల్లోకి వెళితే.. హిమాచల్ ప్రదేశ్ ఆర్టీసీకి చెందిన ఓ బస్సు 30 మంది ప్రయాణీకులతో హిమాచల్ ప్రదేశ్ నుంచి పొంత సాహిబ్ వెళుతూ ఉంది. మంగళవారం ఉదయం ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని డెహ్రాడూన్ జిల్లాలోకి బస్సు ప్రవేశించింది.
కల్సీ ఏరియాలోని మీనక్ రోడ్డులో వెళుతుండగా బస్సు ఒక్కసారిగా అదుపుతప్పింది. పక్కనే ఉన్న 100 మీటర్ల లోయలో పడిపోయింది. దీంతో ముగ్గురు అక్కడికక్కడే చనిపోయారు. వీరిలో



# కొత్తగూడెం కార్పోరేషన్ పై ఎర్రజెండా ఎగరాలి.









**- ఎంఎల్ఎ కూనంనేని సాంబశివరావు.**
**- అభ్యర్థులకు బి ఫారాలు అందజేత.**

భద్రాద్రి కొత్తగూడెం/ కొత్తగూడెం / ఫిబ్రవరి 3 / అక్షరం న్యూస్ - : : కొత్తగూడెం కార్పోరేషన్పై ఎర్రజెండా ఎగరాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎంఎల్ఎ కూనంనేని సాంబశివరావు అన్నారు. కార్పోరేషన్ ఎన్నికలకు సంబంధించి బరిలో ఉన్న అభ్యర్థులకు స్థానిక శేషగిరి భవన్ సిపిఐ కార్యాలయం లో ఆయన మంగళవారం బి ఫారాలను అందజేశారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ ఈనెల 11న జరగనున్న కొత్తగూడెం కార్పోరేషన్ ఎన్నికల్లో భాగంగా సిపిఐ తన అభ్యర్థులను ప్రకటించిందని, టిడిపి, ప్రజా సంఘాల మద్దతుతో భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ) ప్రజాక్షేత్రంలోకి వెళుతుందని చెప్పారు. సిపిఐ బలపరిచిన అభ్యర్థుల విజయానికి ప్రతీ కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని, విజయమే లక్ష్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. పూర్తిగా పార్టీ కార్యకర్తల ఆకాంక్షలకు అనుగుణంగానే కొత్తగూడెం కార్పోరేషన్ వ్యాప్తంగా పోటీ చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ నిర్ణయం వల్ల ముఖ్యమంత్రి, మంత్రులకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నామనే భావన వద్దని, స్థానిక పరిస్థితులు, రాజకీయ సమీకరణాల్లో భాగంగానే ఈ నిర్ణయానికి వచ్చామన్నారు. గత రెండేళ్లలో కొత్తగూడెం నియోజకవర్గ వ్యాప్తంగా పలు సంక్షేమ, అభివృద్ధి పథకాల అమలు జరిగిందని, మారుమూల ప్రాంతాల్లో సైతం మౌళిక సదుపాయాల కల్పనకు శక్తివంచన లేని కృషి చేశామని, ఎన్నడూ జరగని అభివృద్ధి కొత్తగూడెం నియోజకవర్గంలో జరిగిందని, అనుక్షణం ప్రజాసంక్షేమం కోసం పాటుపడుతున్నామని తెలిపారు. కార్పోరేషన్ ఏర్పాటుతో పాల్వంచ పరిధిలో 25నం. తర్వాత ఎన్నికలు జరుగుతున్నాయని, దీంతో ఆ ప్రాంత అభివృద్ధి శరవేగం కానుందన్నారు. కార్పోరేషన్ కాకుండా ఆనే శక్తులు కుట్రలు పన్నాయని, అనతికాలంలోనే కొత్తగూడెం కార్పోరేషను ప్రకటించిందన్నారు. ఈ ఎన్నికల్లో ప్రజలు అభివృద్ధిని చూసి ఓటు వేయాలని, సిపిఐ అభ్యర్థులు గెలవడం ద్వారా కొత్తగూడెం కార్పోరేషన్ మరింత అభివృద్ధి పథంలో ముందుకు దూసుపోనుందని, కార్పోరేషన్ పై ఎర్రజెండా ఎగిరేందుకు ప్రతీ కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు.



## మున్సిపల్ ఎన్నికల్లో భారీ విజయం దిశగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ...వర్కింగ్ ప్రెసిడెంట్,ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్చార్జ్ మాదం రజిని కుమార్...



**జగిత్యాల / మెట్ పల్లి/ఫిబ్రవరి 3/అక్షరం న్యూస్:**
పట్టణంలోని ఎన్ జె కాంప్లెక్స్ వద్ద తెలంగాణలో మున్సిపాలిటీ ఎన్నికల దృష్ట్యా తెలంగాణ రాజ్యాధికార పార్టీ కార్యాలయంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపకులు తీన్మార్ మల్లన్న,రాష్ట్ర కార్యదర్శి అఖిల్ పాష ఆదేశాల మేరకు జగిత్యాల జిల్లా అధ్యక్షులు సాయిని పాపన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి జోరిగే రజిత ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్,ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్చార్జ్ మాదం రజిని కుమార్ హాజరయ్యారు.తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల్లో తెలంగాణ రాజ్యాధికార పార్టీ పోటీలో ఉందని భారీ విజయం దిశగా సంకేతాలు ఉన్నాయని రజిని కుమార్ అన్నారు. బిసి, ఎస్సి, ఎస్టి, మైనారిటీ ప్రజలు ఎన్నో ఏళ్లుగా పార్టీలకు జెండాలు మోసి,ప్రభుత్వాలు చేస్తున్న మోసాలను భరించిన ప్రజలు తెలంగాణ రాజ్యాధికార పార్టీని తీన్మార్ మల్లన్న సమక్షంలో స్థాపించుకొని ప్రభుత్వాలపై ఉద్యమంలా కదిలి మనమెంతో- మనకంత అనే నినాదంతో రాజ్యాధికారం దిశగా అడుగులు వేస్తున్నారని అన్నారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లు మోసం చేసి ప్రజలను అభాసుపాలు చేశారని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అదే ధోరణి అవలంబించడంతో రెడ్డి రావుల ఆధిపత్యం పై విసిగి వేసారిన బడుగు బలహీన వర్గాల ప్రజలు తమ పాలన తమకంటూ భారీ ఉద్యమంలా ఉప్పొంగి రాజ్యాధికారం సాధించుకోవడానికి బరిలోకి దిగిన అభ్యర్థులకు తెలంగాణ రాజ్యాధికార పార్టీ బీఫామ్ అందించి పోటీలో నిలపారన్నారు. పార్టీలకతీతంగా బరిలోకి దిగిన బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ అభ్యర్థులను మనమందరం గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని ప్రజలందరూ ఆ దిశగా అడుగులు వేసి గెలిపించుకొని తమ రాజ్యాధికారం స్థాపించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి, ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ఇంచార్జ్ ఆకుల హనుమాండ్లు, జిల్లా యూత్ విభాగం అధ్యక్షులు గుడ్ల తిరుపతి,సోషల్ మీడియా జిల్లా అధ్యక్షులు బూత్కూరి మధు, జిల్లా సహాయ కార్యదర్శి జైనుద్దీన్, కోరుట్ల మండలం అధ్యక్షులు కమల్ అహ్మద్,పట్టణ మహిళా విభాగం అధ్యక్షులు క్యాతం లావణ్య, రైతు విభాగం మండల అధ్యక్షులు ఆకుల అంజయ్య, ఏశాల సుశీల, గట్టి పల్లి రాజశేఖర్, అల్లే పాండురంగ, జోరిగే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## జనాభా గణనలో సూపర్వైజర్ విధులు కేటాయించాలి.



**జగిత్యాల/మెట్ పల్లి/ఫిబ్రవరి 3/అక్షరం న్యూస్:**
2026లో జరగనున్న జనాభా గణనలో ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులకు సూపర్వైజర్ విధులు కేటాయించాలని కోరుతూ జిల్లా అడిషనల్ కలెక్టర్ కి జిల్లా విద్యాధికారి కి ప్రైమరీ స్కూల్ హెచ్ఎం ఆధ్వర్యంలో మెమొరండం సమర్పించారు.
ఈ కార్యక్రమంలో ప్రైమరీ స్కూల్ హెచ్ఎం జిల్లా అధ్యక్షులు అచ్చ విజయ భాస్కర్ , జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లా లక్ష్మారెడ్డి , అసోసియేట్ ప్రెసిడెంట్ జరుపుల సుధాకర్ , వైస్ ప్రెసిడెంట్ ఎం. గంగాధర్ , కోశాధికారి ఈర రవీందర్ , ఆర్గనైజింగ్ సెక్రటరీ కె. లక్ష్మీనారాయణ, కార్యదర్శి పి. రమేష్ పాల్గొన్నారు. అలాగే తెలంగాణ యు ఎస్ జిల్లా అధ్యక్షులు నునావత్ రాజు మరియు పలువురు ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో హాజరయ్యారు.
జనాభా గణన వంటి కీలకమైన కార్యక్రమంలో అనుభవం కలిగిన ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులకు సూపర్వైజర్ బాధ్యతలు అప్పగించడం ద్వారా పని మరింత సమర్థవంతంగా సాగుతుందని నాయకులు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.

# తెలంగాణలో పెరుగుతున్న టైఫాయిడ్ మరణాలు..జాగ్రత్త !!

మరియు ప్రజారోగ్య వ్యవస్థపై అనేక ప్రశ్నలను లేవనెత్తుతోంది.

టైఫాయిడ్ వ్యాప్తికి ప్రధాన కారణం సాల్మొనెల్లా టైఫీ అనే బ్యాక్టీరియా. కలుషితమైన నీరు, అపరిశుభ్రమైన ఆహారం ద్వారా ఇది శరీరంలోకి ప్రవేశిస్తుంది. ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో పాతబడిన పైపులైన్ల ద్వారా మురుగునీరు తాగునీటితో కలవడం, వీధుల్లో లభించే అపరిశుభ్రమైన 'స్ట్రీట్ ఫుడ్' ఈ వ్యాధికి ప్రధాన వాహకాలుగా మారుతున్నాయి. నగరాల్లో మురుగునీటి నిర్వహణ అస్తవ్యస్తంగా ఉండటం, నాలాలు పొర్లి ప్రవహించడం వంటి కారణాల వల్ల బ్యాక్టీరియా వేగంగా విస్తరిస్తోంది. కేవలం సాధారణ జ్వరంగా భావించి నిర్లక్ష్యం చేయడం లేదా డాక్టర్ సలహా లేకుండా సొంతంగా మందులు వాడటం వల్ల, ఈ బ్యాక్టీరియా శరీరంలోని పేగులను దెబ్బతీసి ప్రాణాంతక సమస్యలకు దారితీస్తోందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.

ఈ మరణాలను అరికట్టడానికి తక్షణమే అప్రమత్తం కావాల్సిన అవసరం ఉంది. టైఫాయిడ్ బారిన పడకుండా ఉండాలంటే నీటిని బాగా కాచి చల్లార్చి తాగడం, వేడి ఆహారం తీసుకోవడం వంటి జాగ్రత్తలు పాటించాలి. జ్వరం వచ్చిన వెంటనే నిర్లక్ష్యం చేయకుండా వైద్యులను సంప్రదించి, పూర్తిస్థాయి చికిత్స తీసుకోవడం ద్వారా ప్రాణాపాయం నుంచి తప్పించుకోవచ్చు. ప్రభుత్వం కూడా వ్యాధి తీవ్రత ఎక్కువగా ఉన్న 'హాట్‌స్పాట్' ప్రాంతాలను గుర్తించి, అక్కడ పారిశుద్ధ్య పనులను ముమ్మరం చేయాలి. పౌర సమాజం మరియు ప్రభుత్వం సమన్వయంతో పనిచేస్తేనే, తెలంగాణపై పడిన ఈ 'టైఫాయిడ్ మరణాల రాష్ట్రం' అనే ముద్రను చెరిపివేయడం సాధ్యమవుతుంది.

## డ్రైనేజీల శుభ్రతకు ప్రత్యేక చర్యలు.



**జగిత్యాల/మెట్ పల్లి/ఫిబ్రవరి 3/అక్షరం న్యూస్:**
మండలంలోని వేంపేట్ గ్రామంలో నూతనంగా ఎన్నుకోబడిన సర్పంచ్ గోరుమంతుల ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో గ్రామ పారిశుద్ధ్య కార్యక్రమాలు చురుగ్గా కొనసాగుతున్నాయి. గత నెల 23వ తేదీ నుంచి ప్రతిరోజూ 15 మంది ప్రత్యేక పారిశుద్ధ్య కార్మికులతో గ్రామంలోని మురికి కాలువలు (డ్రైనేజీలు) శుభ్రం చేయిస్తున్నారు.
డ్రైనేజీల్లో చెత్త, మిగిలిన ఆహార పదార్థాలు వేయడం వల్ల సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని పేర్కొంటూ, సర్పంచ్‌తో పాటు వార్డు సభ్యులు ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. గ్రామ పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరుతున్నారు.
ఈ కార్యక్రమంలో సర్పంచ్ గోరుమంతుల ప్రవీణ్ కుమార్‌తో పాటు 4వ వార్డు సభ్యులు చంద్రచారి దశకంఠ రాజు పాల్గొన్నారు. గ్రామంలో పరిశుభ్ర వాతావరణం నెలకొల్పడమే లక్ష్యంగా పాలకవర్గం చేపడుతున్న చర్యలను గ్రామస్తులు అభినందిస్తున్నారు.

# బీసీలకే పెద్దపీట

ఇదిలా ఉండగా.. బీసీల తర్వాత ఎస్సీలకు కాంగ్రెస్ 19 శాతం సీట్లను, బీఆర్ఎస్ 18.66 శాతం, బీజేపీ 15.80 శాతం సీట్లు కేటాయించాయి. ఇక ఎస్టీలకు పాలక, విపక్ష పార్టీలు రెండూ సమానంగా 7.66 శాతం సీట్లు కేటాయించగా, బీజేపీ 7.05 శాతం సీట్లను ఆ వర్గానికి కేటాయించింది. ఈ నెల 11న ఎన్నికలు జరగనుండగా.. 13న ఓట్ల లెక్కింపు జరగనుంది. రాష్ట్ర వ్యాప్తంగా 116 మునిసిపాలిటీల్లో 2,582 వార్డులు, ఏడు కార్పొరేషన్లలో 414 డివిజన్లు కలిపి మొత్తం 2996 ఉన్నాయి.

బీసీలకు పోటా పోటీగా..

స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రధాన పార్టీలు బీసీలకు ఇస్తామన్న 42 శాతం రిజర్వేషన్లకు మించి సీట్లు కేటాయించాయి. కొన్ని జిల్లాల్లోనైతే అ?ధికార కాంగ్రెస్ భారీగా సీట్లు కేటాయించింది. ఉదాహరణకు ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో కాంగ్రెస్ పార్టీ ఏకంగా 67.66 శాతం సీట్లలో బీసీ అభ్యర్థులను బరిలోకి దించింది. బీఆర్ఎస్ కూడా 60 శాతం సీట్లను బీసీలకు కేటాయించింది. బీజేపీ మాత్రం బీఆర్ఎస్ కంటే ఒక శాతం అదనంగా (61 శాతం) సీట్లు కేటాయించింది. మరికొన్ని చోట్ల పాలకపక్షం కంటే ప్రతిపక్ష బీఆరెస్సే బీసీలకు ఎక్కువ సీట్లు ఇచ్చింది. ఉదాహరణకు ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని 13 మునిసిపాలిటీల్లో 294 వార్డులు ఉండగా.. ఇక్కడ బీఆర్ఎస్ 127 మంది బీసీలకు టికెట్లు ఇచ్చింది. కాంగ్రెస్ 121 మంది బీసీలను బరిలోకి దించింది. అలాగే బైంసా మునిసిపాలిటీలో బీఆర్ఎస్ 46 శాతం వార్డులు బీసీలకివ్వగా, కాంగ్రెస్ కేవలం 26 శాతమే ఇచ్చింది. ఇక నిర్మల్‌లో బీజేపీ బీసీలకు ఏకంగా 90 శాతం సీట్లు కేటాయించగా, బీఆర్ఎస్ 71 శాతం, కాంగ్రెస్ 57 శాతం సీట్లు ఇచ్చాయి.

# కేసీఆర్ పై మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తీవ్ర వ్యాఖ్యలు

జెండా ఎగరడం ఖాయం అని మంత్రి కోమటిరెడ్డి తెలిపారు. సర్పంచ్, అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పరాజయాలు కొనసాగుతాయని, వచ్చే అసెంబ్లీ ఎన్నికలకు రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభావం తగ్గిపోతుందని విశ్వసించారు. నల్లగొండలోని 5 కార్పొరేషన్లు, 90 మున్సిపాలిటీలు కాంగ్రెస్ జెండా కైవసం చేసుకుంటాయని ధీమా వ్యక్తం చేశారు.

ప్రజలకు రేషన్ బియ్యం అందించడం: మంత్రి హామీలు
ప్రస్తుత ప్రభుత్వం పేదలకు అందించే రేషన్ బియ్యం గురించి మంత్రి వ్యాఖ్యానించారు. నల్లగొండలో పేదలకు 1000 ఇళ్ల నిర్మాణం చేపట్టిన విషయం, దరఖాస్తు చేసిన వెంటనే ఇందిరమ్మ ఇల్లు మంజూరు అవుతుందని చెప్పారు. తాను మరియు సీఎం రేవంత్ రెడ్డి కూడా ప్రభుత్వ రేషన్ బియ్యం తినడం ద్వారా ప్రజల పట్ల విశ్వాసాన్ని చూపిస్తున్నారని అన్నారు. పేదల సంక్షేమానికి ప్రాధాన్యత ఇచ్చే విధంగా కార్యక్రమాలు చేపడుతున్నట్టు స్పష్టం చేశారు.

# లోయలో పడ్డ బస్సు.. ముగ్గురు మృతి..

ఇద్దరు మహిళలు కాగా.. ఒక పురుషుడు ఉన్నారు. మరో 7 మంది తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న స్థానికుల పోలీసులు, ఎస్డీఆర్ఎఫ్ టీమ్‌లు సంఘటనా స్థలానికి చేరుకున్నాయి. సహాయక చర్యలను చేపట్టాయి.
గాయపడ్డవారిని హుటాహుటిన ఆస్పత్రికి తరలించాయి. ఇక, ఈ సంఘటనపై హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి సుఖ్‌విందర్ సింగ్ సుఖు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. టెలిఫోన్ ద్వారా ప్రమాదం గురించి అధికారులను ఆరా తీశారు. ప్రమాదంలో చనిపోయిన వారి కుటుంబాలకు ఆర్థిక సాయం చేస్తామని ప్రకటించారు. గాయపడ్డవారికి మెరుగైన వైద్యం అందేలా చూడాలని ఆదేశించారు.

# మేడారం జాతరపై తప్పుడు ప్రచారం..

కాదని స్పష్టం చేశారు. ప్రజల ఐక్యతను ప్రశ్నించడం తగదని సూచించారు. ఈ విమర్శల వెనుక కొన్ని రాజకీయ పార్టీలు ఉన్నాయనే అనుమానం వ్యక్తం చేశారు. జాతర పవిత్రతను కాపాడాల్సిన బాధ్యత అందరిదని గుర్తు చేశారు.

మీడియా, యూట్యూబ్‌లపై చెడు ప్రచారం ఆరోపణ
కొన్ని మీడియా సంస్థలు, యూట్యూబ్ ఛానళ్లు మేడారం జాతరపై చెడు ప్రచారం చేస్తున్నాయని మంత్రి సీతక్క మండిపడ్డారు. వాస్తవాలకు దూరంగా కథనాలు ప్రసారం చేయడం వల్ల ప్రజల్లో గందరగోళం ఏర్పడుతోందని అన్నారు. ఇది సంప్రదాయాలకు, విశ్వాసాలకు హానికరమని తెలిపారు. మేడారం జాతర అనేది రాష్ట్ర గౌరవానికి చిహ్నమని చెప్పారు. ఇలాంటి బాధ్యతారహిత ప్రచారాలను ప్రజలు గుర్తించాలని ఆమె కోరారు.

# నిబంధనల మేరకు ఎన్నికల విధులు కట్టుదిట్టంగా నిర్వహించాలి





**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**
**వార్డు అభ్యర్థులకు పారదర్శకంగా ఎన్నికల గుర్తులను కేటాయించాలి**
**అధికారులు ఎన్నికల విధుల పట్ల సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలి**
**వైరా తహసీల్దారు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మున్సిపల్ ఎన్నికల అభ్యరుల గుర్తుల కేటాయింపు ప్రక్రియను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**

**ఖమ్మం, ఫిబ్రవరి 03 (అక్షరం న్యూస్)**

ఎన్నికల కమిషన్ జారీ చేసిన మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించాలని, నిబంధనల ప్రకారం ఎన్నికల విధులు కట్టుదిట్టంగా నిర్వహించే విధంగా సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో మంగళవారం వైరా తహసీల్దారు కార్యాలయం నందు ఏర్పాటు చేసిన వైరా మున్సిపాలిటీ వార్డు అభ్యర్థుల బీ-పామ్ పరిశీలన, స్వతంత్ర అభ్యర్థుల ఎన్నికల గుర్తుల కేటాయింపు ప్రక్రియను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. అభ్యర్థులు సమర్పించిన నామినేషన్ ప్రతాలు, బీ-ఫామ్ లను క్షుణ్ణంగా పరిశీలించారు. అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని, శాంతియుత వాతావరణంలో ఎన్నికల నిబంధనలను ఖచ్చితంగా పాటిస్తూ చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తన నియమావళికి లోబడి మున్సిపల్ ఎన్నికల్లో ఎలాంటి పొరపాట్లు జరుగకుండా పగడ్బందీగా ఎన్నికలు నిర్వహించుటకు నోడల్ అధికారులు, స్పెషల్ ఆఫీసర్లు, మున్సిపల్ కమిషనర్లు, ఇతర ఎన్నికలకు కేటాయించిన అధికారులందరు సమన్వయంతో పని చేయాలన్నారు. ఎన్నికల అధికారులు క్షేత్ర స్థాయిలో కలిసి పని చేసి మన జిల్లాలో ఎన్నికలు స్వేచ్ఛాయుతంగా జరిగే విధంగా అందరు కలిసి పనిచేయాలని సూచించారు. ఎన్నికలకు కేటాయించిన అధికారులందరు నిబంధనలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో నామినేషన్ల తర్వాత ఉపసంహరణ, రాజకీయ పార్టీ ల బీ-ఫామ్ పరిశీలన చాలా ముఖ్యమైన అంశమని వివరించారు. అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ప్రతి అంశం నిబంధనల ప్రకారం జరిగేలా చూడాలని, నామినేషన్ల అప్పీళ్ళ పరిష్కారం, బీ-ఫామ్ లేని అభ్యర్థులు స్వతంత్ర అభ్యర్థులు గా ప్రకటన, గుర్తుల కేటాయింపు పారదర్శకంగా కేటాయించాలని సూచించారు. ఏలాంటి తొందరపాటు లేకుండా సమన్వయం చేసుకోవాలని తెలిపారు. ఎన్నికల ప్రచార నిమిత్తం ర్యాలీ, సమావేశాల నిర్వహణకు ముందస్తు అనుమతి తీసుకోవాలని, సౌండ్ సెట్, వాహనానికి ప్రత్యేకంగా అనుమతి తీసుకోవాలని, ఎక్కడ కూడా పోటీదారులకు ఒకే రూట్ లో సమావేశాలు, ర్యాలీల నిర్వహణకు అనుమతి జారీ చేయవద్దని అన్నారు. ఎన్నికల్లో ప్రలోభాలకు గురి చేసేందుకు అక్రమంగా నగదు, మద్యం తరలిస్తే పట్టుకుని సీజ్ చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమం లో వైరా తహసీల్దారు సురేష్ బాబు, మున్సిపల్ కమీషనర్ గురులింగం, ఎంపీడీవో తేజావత్ సక్రియ, ఎంఈఓ వెంకటేశ్వర్లు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇంగ్లీషు భాషా పరిజ్ఞానం పెరిగేలా ఎవ్రీ చైల్డ్ రీడ్స్ అమలు

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**
**విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో నాణ్యమైన పౌష్టికాహారం అందించాలి**
**1 నుంచి 5వ తరగతి విద్యార్థులకు రీడింగ్ స్కిల్స్ పెంపుపై ప్రతిరోజు గంట సమయం కేటాయింపు**
**వైరా మండలం పాలడుగు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఎవ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమ అమలును తనిఖీ చేసి, విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసిన జిల్లా కలెక్టర్**





**ఖమ్మం, ఫిబ్రవరి 03 (అక్షరం న్యూస్)**

పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు ఇంగ్లీష్ భాషా పరిజ్ఞానం మెరుగుపర్చి, రీడింగ్ స్కిల్స్ పెంపొందేలాగా ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. వైరా మండలం పాలడుగు గ్రామంలోని ప్రభుత్వ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో నిర్వహిస్తున్న ఎవ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం అమలును జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. తరగతి గదులను తిరుగుతూ విద్యా భోదనను పరిశీలించారు. మూడవ, నాలుగు తరగతి గదులలో విద్యార్థులను ప్రత్యేకంగా అందించిన రైమ్స్ ఎలావున్నాయి, అని అడిగారు. బోర్డు పై ఇంగ్లీషు అక్షరాలు, పదాలు, పద్యాలు వ్రాసి వాటియొక్క ఉచ్చారణ, అర్థం చేసుకుంటూ, తిరిగి చెప్పగలుగుతున్నారా, ధ్వనులను బట్టి ఇంగ్లీష్ పదాలను గుర్తిస్తున్నారా అని అడిగి విద్యార్థుల సామర్థ్యాన్ని కలెక్టర్ పరిశీలించారు. ముందుగా పాఠశాల ఆవరణలోని కిచెన్ లో వండిన అన్నం, కూరలను కలెక్టర్ పరిశీలించారు. భోజనంలో నాణ్యతను తప్పనిసరిగా పాటించాలని, విద్యార్థులకు పోషకాహారం అందేలా చూడాలని సూచించారు. పాఠశాల పిల్లలతో కలిసి కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మధ్యాహ్న భోజనం చేశారు. భోజనం మంచిగా ఉంటుందా, కోడిగుడ్డు మెనూ ప్రకారం పెడ్డుతున్నారా, కూరలు రుచిగా ఉంటున్నాయా అని ఆరా తీశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి విద్యార్థికి చదివే సామర్థ్యం కల్పించాలనే లక్ష్యంతో ప్రత్యేకంగా ఎవ్రీ చైల్డ్ రీడ్స్ అనే కార్యక్రమాన్ని ప్రారంభించామని అన్నారు. విద్యా ప్రమాణాల పెంపుదలతో విద్యార్థులకు మంచి భవిష్యత్తు లభిస్తుందన్నారు. విద్యార్థులకు ముందుగా చదవడం, చదివింది అర్థం చేసుకోవడం అనే నైపుణ్యాలు రావడం చాలా కీలకమని అన్నారు. ఒక విద్యార్థికి చదివే సామర్థ్యం అందిస్తే జీవితాంతం ఉపయోగ పడుతుందని, విద్యార్థుల చదివే సామర్థ్యం పెంపు చేయడం కోసం చేపట్టిన ఎవ్రీ చైల్డ్ రీడ్స్ అమలుకు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధపెట్టి బోధన అందించాలని సూచించారు. ప్రతి రోజు విద్యార్థి గంట సేపు చదివే సామర్థ్యంపై అభ్యాసన చేసేలా సాంకేతిక పరిజ్ఞానంతో ఒక బుక్ లెట్ తయారు చేయడం జరిగిందని అన్నారు. బుక్లెట్ లో ఉన్న అంశాలను తూ.చ. తప్పకుండా ఉపాధ్యాయులు ఫాలో అవుతూ పిల్లలు చదివే సామర్థ్యం పెంపొందేలా కృషి చేయాలని అన్నారు. ఎవ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమ పర్యవేక్షణకు ఒక యాప్ తయారు చేశామని, దీనిని యూ.డి.ఐ.ఎస్. తో అనుసంధానం చేసినట్లు, ప్రతి బుధవారం విద్యార్థి రీడింగ్ స్కిల్స్ ఏ స్థాయిలో ఉన్నాయో అక్షరాలు, పదాలు, వ్యాఖ్యలు అప్ డేట్ మాత్రం చేయాలని అన్నారు. ఆంగ్ల అక్షరాలను ఫోనెటిక్ సౌండ్ తో సహా నేర్పేలా కోర్సు డిజైన్ చేశామని అన్నారు. ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ పెడితే ఎవ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం పరిపూర్ణంగా అమలు చేయవచ్చని, ప్రతి విద్యార్థి కనీసం ఒక పేరాగ్రాఫ్ చదివి అర్థం చేసుకునే స్థాయికి చేరుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమం ప్రతి రోజు పాఠశాల సమయాల్లోనే ప్రాథమిక తరగతి విద్యార్థులకు అమలు చేయాలని అన్నారు. పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరిగేలా తల్లిదండ్రులతో సంప్రదింపులు జరిపి అవగాహన కల్పించాలన్నారు. మధ్యాహ్నం భోజనంలో సన్నబియ్యం వాడాలని, వంటకాల కోసం గ్యాస్ సిలిండర్ లను ఉపయోగించాలని, ప్రభుత్వ మెను ప్రకారం రోజువారి వంటకాలు ఉండే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అనంతరం అంగన్వాడీ కేంద్రంను కలెక్టర్ సందర్శించారు. చిన్న పిల్లలకు అందించే కోడిగుడ్డు, పోషక ఆహారం నాణ్యతను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వైరా తహసీల్దార్ సురేషు బాబు, మండల విద్యా అధికారి కె. వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు దయాకర్ రావు, రమేష్, శ్రీదేవి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తీర్థాల జాతరకు విస్తృత ఏర్పాట్లు చేయాలి

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**
**ఫిబ్రవరి 14 నుంచి ఫిబ్రవరి 18 వరకు 5 రోజుల పాటు మహాశివరాత్రి తీర్థాల జాతర నిర్వహణ**
**పారిశుధ్య నిర్వహణను ప్రాధాన్యతగా తీసుకోవాలి**
**భక్తుల కోసం అవసరమైన మేర సహాయక కేంద్రాలు ఏర్పాటు**
**మహాశివరాత్రి సందర్భంగా తీర్థాలలో నిర్వహించు జాతర ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్**

**ఖమ్మం, ఫిబ్రవరి 03 (అక్షరం న్యూస్)**



ఖమ్మం రూరల్ మండలంలోని తీర్థాల సంగమేశ్వర స్వామి దేవాలయంలో మహా శివరాత్రి సందర్భంగా జాతర నిర్వహణకు విస్తృతంగా ఏర్పాటు చేయాలని, ప్రణాళిక ప్రకారం నిర్దేశించుకున్న పనులను జాతర సమయానికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లోని తన చాంబర్ లో మంగళవారం తీర్థాల మహాశివరాత్రి జాతర ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఫిబ్రవరి 14 నుంచి ఫిబ్రవరి 18 వరకు 5 రోజుల పాటు మహా శివరాత్రి జాతర వేడుకలను అత్యంత వైభవోపేతంగా తీర్థాలలో నిర్వహించేందుకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని, నిర్దేశించుకున్న పనులను జాతర సమయానికి సన్నద్ధ మయ్యే విధంగా వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ మహాశివరాత్రి సందర్భంగా దాదాపు నాలుగు లక్షల మంది భక్తులు ఖమ్మం రూరల్ మండలంలోని తీర్థాల గ్రామంలో ఉన్న సంగమేశ్వర స్వామి దేవాలయానికి విచ్చేసి స్వామి వారిని దర్శించుకునే అవకాశం ఉందని, గతం కంటే భక్తులకు మెరుగైన వసతులు కల్పించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని అన్నారు. అవసరమైన మేర పారిశుధ్య కార్మికులను నియమించి ఆలయ ప్రాంగణం, జాతర పరిసరాలను నిరంతరాయంగా శుభ్రం చేస్తూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పారిశుద్ధ్య కార్మికులకు డ్రెస్ కోడ్ ఉండాలని, మండల పంచాయతీ అధికారి పారిశుధ్య కార్యక్రమాలు పర్యవేక్షించాలని కలెక్టర్ అన్నారు. తగినంత బ్లీచింగ్ అందుబాటులో ఉంచాలన్నారు. జాతర సమయంలో, జాతర తర్వాత పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని అన్నారు.జాతర సందర్భంగా ఉన్న 30 టాయిలెట్స్ బ్లాకులను రన్నింగ్ వాటర్ తో సహా అందుబాటులో ఉంచాలని, నిర్వహణ సక్రమంగా ఉండేలా చూడాలన్నారు. భక్తులకు త్రాగునీటి ఇబ్బందులు రాకుండా చర్యలు చేపట్టాలన్నారు. తీర్థాల దేవాలయం వద్ద ఎటువంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని, 24 గంటల నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని కలెక్టర్ తెలిపారు.భక్తుల రద్దీ పెరిగే అవకాశం ఉన్న దృష్ట్యా అవసరమైన మేర బస్సుల సంఖ్య పెంచాలని, రద్దీగా ఉండే రూట్లలో అదనంగా బస్సులు నడపాలన్నారు. దేవస్థానం వద్ద క్యూలైన్లు ఏర్పాటు చేయాలని, స్నాన ఘట్టాల వద్ద రెస్క్యూ బృందాలను ఏర్పాటు చేయాలని, మిషన్ భగీరథ ద్వారా భక్తులకు త్రాగునీటి వసతి కల్పించాలని కలెక్టర్ సూచించారు. జాతర సందర్భంగా వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో 4 ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని, ప్రతి వైద్య శిబిరంలో వైద్యాధికారులు పారామెడికల్ సిబ్బందినీ సరిపోను ఓఆర్ఎస్, అత్యవసర మందులతో అందుబాటులో ఉంచాలని కలెక్టర్ సూచించారు. రెండు 108 వాహనాలు అందుబాటులో ఉంచాలన్నారు. ఫైర్ ఇంజన్ కావాల్సిన పరికరాలు, సిబ్బందితో జాతరలో అందుబాటులో ఉంచాలన్నారు. పటిష్ట బందోబస్తు చర్యలు చేపట్టాలని, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా పార్కింగ్ ఏర్పాట్లు చేయాలని, క్యూలైన్లలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు.

అన్ని శాఖల అధికారులు సిబ్బంది సహాయ సహకారంతో విధులు నిర్వహించాలని, భక్తులకు ఇబ్బందులు కలకుండా అవసరమైన మేర సైన్ బోర్డులు, ఎంట్రీ, ఎగ్జిట్ బోర్డులు ఏర్పాటు చేయాలని కలెక్టర్ అన్నారు. అన్ని శాఖల అధికారులతో కంట్రోల్ రూం ఏర్పాటుచేయాలని, తప్పిపోయిన, భక్తులకు సూచనలకు మంచి పబ్లిక్ అడ్రస్ సిస్టం ఏర్పాటుచేయాలని అన్నారు. మహాశివరాత్రి జాతరను విజయవంతంగా నిర్వహించేందుకు ఆయా శాఖలకు అప్పగించిన బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహించాలని, గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని భక్తులకు ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా జాతరలో వసతుల కల్పనకు కలెక్టరేట్ నుండి 10 లక్షల రూపాయల చెక్కును ఆలయ ఏవో కు కలెక్టర్ అందజేశారు.ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. రామారావు, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, జిల్లా పంచాయతీ అధికారి రాంబాబు, మిషన్ భగీరథ ఇఇ పుష్పలత, ఖమ్మం రూరల్ మండల తహసీల్దార్ రాంప్రసాద్, తీర్థాల ఆలయ ఏవో కె. వేణుగోపాల్, విద్యుత్ డిఇ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.


# గర్భిణీ స్త్రీల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి

**ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్**



**భద్రాచలం ఫిబ్రవరి 03 (అక్షరం న్యూస్)**

మారుమూల గిరిజన గ్రామాల నుండి నిరుపేదలైన గిరిజనులు సిహెచ్ సి ఆసుపత్రికి వస్తూ ఉంటారని వారి పట్ల డాక్టర్లు ప్రత్యేక శ్రద్ధ చూపి అన్ని రకాల టెస్టులు నిర్వహించి తప్పనిసరిగా వైద్య సేవలు అందించాలని, ముఖ్యంగా గర్భిణీ స్త్రీల పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. మంగళవారం బూర్గంపాడు ప్రభుత్వ సిహెచ్ సి వైద్య శాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి లేబరేటరీ, ఆపరేషన్ థియేటర్, గర్భిణీ స్త్రీల కాన్పుల గది, అవుట్ పేషెంట్ల గది, అల్ట్రా సౌండ్ స్కానింగ్ గది, మందులు నిలువచేసే గది, కొత్తగా నిర్మాణం చేపడుతున్న సిహెచ్సి పనులను పరిశీలించి, రోగులకు అందుతున్న స్కానింగ్ సేవలు, అవుట్ పేషెంట్లు, ఇన్ని పేషెంట్ల, స్టోర్ రూమ్ లో ఉన్న మందుల రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సౌకర్యాల గురించి అవుట్ పేషెంట్లను మరియు వార్డులలో వైద్య సేవలు పొందుతున్న పేషెంట్లను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుమూల ప్రాంత ఆదివాసి గిరిజన గ్రామాలనుండి వివిధ రకాల జబ్బులకు వైద్యం చేయించుకోవడానికి గిరిజనులు వస్తూ ఉంటారని, వారికి సరైన వైద్యం చేసి మందులు అందజేయాలని, ముఖ్యంగా గర్భిణీ స్త్రీల పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. గర్భిణీ స్త్రీలు ఇబ్బంది పడకుండా వారి గ్రామాల నుండి అంబులెన్స్ లో తీసుకొని రావాలని, డెలివరీ అయ్యే వరకు పుట్టిన బిడ్డ ఆరోగ్యంగా ఉన్నది లేనిది పరిశీలించి, తల్లితోపాటు బిడ్డ కూడా సక్రమంగా వైద్య చికిత్సలు చేయాలని అన్నారు. పీహెచ్సీ పరిధిలో పనిచేసే సిబ్బంది గర్భిణీ స్త్రీల పట్ల జాగ్రత్తలు తీసుకొని వారికి నెలసరి చికిత్సలు ఏ విధంగా తీసుకోవాలో అవగాహన కల్పించాలని అన్నారు. వాతావరణం మార్పు వలన సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున సిహెచ్ సి ఆసుపత్రిలో పనిచేసే డాక్టర్లు రోగులకు అందుబాటులో ఉండాలని, ఆస్పత్రికి వచ్చే రోగులను ఆస్పత్రిలోనే వైద్య సేవలు అందించాలని, వివిధ రకాల టెస్టుల కోసం పేషెంట్లను ఎవరిని ప్రైవేట్ ల్యాబ్ లకు పంపించకూడదని, ఎవరైనా పేషెంట్లు ప్రైవేట్ ల్యాబ్ లలో టెస్టింగులు నిర్వహించినట్లు తన దృష్టికి వస్తే సంబంధిత సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. అలాగే ఆసుపత్రి పరిసరాలు, వార్డులు ప్రతిరోజు శుభ్రంగా ఉంచాలని అన్నారు. రెండు కోట్ల 70 లక్షల రూపాయలతో నిర్మాణం చేపడుతున్న కొత్త సి హెచ్ సి పనులలో వేగవంతం చేసి వర్షాకాలం వచ్చేసరికి కొత్త భవనంలో సిహెచ్సి నడిచే విధంగా చూడాలని అన్నారు. అనంతరం బూర్గంపాడు హుడ్ యార్డ్ లోని జిపిఎస్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి ఉద్దీపకం వర్క్ బుక్ లోని పదాలను ఇతర అంశాలను విద్యార్థుల చేత బోర్డుపై వ్రాయించి దానికి సంబంధించిన తాత్పర్యాలు పిల్లలను అడగగా వారు సరైన సమాధానం చెప్పకపోవడంతో సంబంధిత ఉపాధ్యాయులపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ చిన్నారుల విద్యాభ్యాసం బలోపేతం కావడానికి ఉద్దీపకం వర్క్ బుక్ ప్రవేశపెట్టడం జరిగిందని, ఉద్దీపకం వర్క్ బుక్ లోని పదాలు విద్యార్థులు సరిగా చెప్పకపోవడం ఉపాధ్యాయుల పనితీరు ఎలా ఉందో అర్థమయిపోతుందని, ఈ నెలలో మరల ఈ పాఠశాలను సందర్శిస్తానని ఈ లోపల పిల్లలందరూ ఉద్దీపకం వర్క్ బుక్ లోని ప్రతి పదాలు, గుణకారాలు, భాగాహారాలు, చతుర్వేదికలు అన్ని పిల్లలు చెప్పే విధంగా ఉపాధ్యాయులు బాధ్యత వహించాలని, లేనియెడల కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. అనంతరం ఆశ్రమ పాఠశాలను సందర్శించి పదో తరగతి పరీక్షలు దగ్గర పడుతున్నందున విద్యార్థులందరినీ పరీక్షలు సక్రమంగా రాసేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆయన ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏ డి ఎం హెచ్ ఓ సైదులు, పర్యవేక్షకుడు ముక్కంటి ఈశ్వరరావు, డాక్టర్లు అనిత, నిషార్ సిహెచ్సి ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# 12న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

- **టి యు సి ఐ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కె.సూర్యం పిలుపు**




జ్యోతి నగర్ ఎన్టిపిసి ఫిబ్రవరి 3 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

గోదావరిఖనిలో ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా జిల్లా కమిటీ సమావేశం గోదావరిఖనిలోని యూనియన్ కార్యాలయంలో మంగళవారం జిల్లా అధ్యక్షులు తోకల రమేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి లిముఖ్యఅతిథిగా విచ్చేసిన టి యు సి ఐ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కె.సూర్యం మాట్లాడుతూఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కేంద్ర కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయిగత 12 సంవత్సరాల నరేంద్ర మోడీ ప్రభుత్వ పాలనలో కార్మికుల జీవన ప్రమాణాలు పడిపోయాయన్నారు. అన్ని రకాల వస్తువుల ధరలు పెరిగినాయని, కానీ కార్మికుల వేతనాలు పెరగలేదన్నారు. కార్మికులకు ఉద్యోగ, ఆరోగ్య భద్రత కరువైందన్నారు. మోడీ ప్రభుత్వం అవలంబించిన కార్పోరేట్ కంపెనీల అనుకూల, కార్మిక వ్యతిరేక విధానాలే ఇందుకు కారణమన్నారు వారు విమర్శించారు. మోడీ ప్రభుత్వం కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడులుగా తెచ్చి కార్మికులను కట్టు బానిసలు చేయటం కోసం మోడీ ప్రభుత్వం పూకుంటుందని వారు ఆరోపించారు, కనీస వేతనాల చట్టం, పారిశ్రామిక వివాదాల చట్టం, సమ్మె హక్కును, లేకుండా చేయటం కోసమే ఈ నాలుగు లేబర్ కుల ఉద్దేశమని వారు ఆరోపించారు, పార్లమెంట్లో ఎటువంటి చర్చ లేకుండా నవంబర్(2025) 21 నాడు గెజిట్ చేసి రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయాలని హుకుం జారీ చేయటం దుర్మార్గమైన చర్యని వారన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఈ చట్టాలను అమలు చేయకుండా అసెంబ్లీలో తీర్మానం చేయాలని వారు డిమాండ్ చేశారు అదేవిధంగా ఈ సమ్మెలో సంగటిత అసంఘటిత కార్మిక వర్గం పాల్గొనాలని వారు కోరారు.ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా, కనీస వేతనాల అమలు కోసం, కనీస పెన్షన్ 9వేల అమలు కోసం, కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా, పనిగంటల పెంపుదలకు వ్యతిరేకంగా జాతీయ కార్మిక సంఘాలు ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు పిలుపునిచ్చాయన్నారు. ఈ సమ్మె జిల్లాలు అన్ని మండల కేంద్రాల్లో కరపత్రాలు పోస్టల్ ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించి సమ్మెను జయప్రదం చేయాలనిఈ సమ్మెలో జిల్లాలోని కార్మికులందరూ పాల్గొని పిలుపునిచ్చారు. లిఈ సమావేశంలో ఒఖజ× పెద్దపెల్లి జిల్లా కార్యదర్శి ఈసంపల్లి రాజేందర్, గొల్లపల్లి చంద్రయ్య మార్త రాములు ఆడెపు శంకర్ పుల్లూరి నాగభూషణం తూళ్ళ శంకర్ ఇనుగాల రాజేశ్వర్ కలువల రాయమల్లు ఆడెపు శంకర్ గూడూరి వైకుంఠం, చిలుక రాజు తదితరులు పాల్గొన్నారులి

### దేశవ్యాప్త సమ్మెలో పాల్గొనాలని ఎన్టిపిసి

# లేబర్ గేటు వద్ద జేఏసీ కరపత్రాల పంపిణీ

జ్యోతి నగర్ ఎన్టిపిసి ఫిబ్రవరి 3 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ఎన్ టి పీ సి గేట్ నెంబర్ 2 మంగళవారం వద్ద జేఏసీ ఆధ్వర్యంలో. దేశ వ్యాపితంగా ఫిబ్రవరి 12 న . నాలుగు లేబర్ కోడ్లను నిరసిస్తూ తలపెట్టిన సమ్మె పై వచ్చినటువంటి కరపత్రాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు పాల్గొని మాట్లాడుతూ దేశంలో మూడవ సారీ అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం కార్మికులకు అనుకూలమైనట్లుగా ఉన్నటువంటి చట్టాలన్నిటిని తొక్కి కార్మిక హక్కులను కాలరాసే విధంగా ఉన్నటువంటి చట్టాలను నాలుగు కోడ్లుగా తయారుచేసి కార్మిక హక్కులన్నీ కాలు రాసే విధంగా చట్టాలను తీసుకు వస్తా ఉందిదీనిని నిరసిస్తూ దేశవ్యాప్తంగా ఫిబ్రవరి 12వ తారీకు నాడు దేశవ్యాప్తంగా అన్ని రకాల కార్మికులు సమ్మె చేయాలని దేశంలో ఉన్నటువంటి కార్మిక సంఘాలన్నీ ఒకటిగా ఏర్పడి ఈ సమ్మెకుపిలుపునను ఇవ్వడం జరిగినది. ఇవ్వటికైనా దేశంలో ఉన్నటువంటి బిజెపి ప్రభుత్వం కార్మిక హక్కులను కాలరాసే చట్టాలను వెనక్కి తీసుకొని సంఘటిత అసంఘటిత రంగాలలో పనిచేస్తున్నటువంటి కార్మికులతో పాటు యావత్ భారతదేశం లో ఉన్నటువంటి కార్మిక వర్గానికి మంచి చట్టాలను సవరించాల్సిందిగా కోరుతూ అలాగే అసంఘటిత రంగంలో పని చేస్తున్నటువంటి కార్మికులకు 10,15 సంవత్సరాల నుండి ఇప్పటివరకు ఎలాంటి జీవోలను విడుదల చేసిన పరిస్థితులు లేవు అప్పటికైనా ఈ అసంఘటిత రంగంలో పనిచేసే కాంట్రాక్టు కార్మికులకు నెలకు 26వేల వేతనం వచ్చే విధంగా జీవోలు విడుదల చేయాలని అలాగే పిఎఫ్ పింఛన్ 9000 అచ్చే విధంగా చేయాలని తదితర అంశాలపై గేటు మీటింగ్లో నాయకులు మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు నుండి . చిలుక శంకర్ సిఐటియు నుండి లక్ష్మారెడ్డి ఏఐటీయూసీ నుండి ఆర్ లక్ష్మణ్ కే సి ఎం ఎస్ నుండి చింతల సత్యం బి ఆర్ ఎస్ నుండి ఇజ్జగిరిభూమయ్య టి యు సి ఐ నుండి పిఎన్ భూషణం టి ఎన్ టి యు సి ఏ శ్రీనివాస్ ఐ ఎన్ టి యు సి నుండి సత్యం హెచ్ఎంఎస్ నుండి డి సత్యం రాఘవరెడ్డి మల్లేష్ చంద్రమౌళి మహేందర్ టీ మల్లేష్ జిలకరాజేశం నరసన్న లతోపాటు తదితరులు పాల్గొన్నారు.






### రామగుండం నియోజకవర్గం లో జాఫర్

# జామానాను మించి ఎమ్మెల్యే మాక్కాన్ సింగ్ గుండాయుజం

- **బీ.ఆర్.ఎస్ అభ్యర్థులను బెదిరిస్తూ నామినేషన్ల విత్ డ్రాలు చేయుస్తున్న ఎమ్మెల్యే**
- **పోలీసు స్టేషన్ లకు పిలిపించి బీ.ఆర్.ఎస్ అభ్యర్థులను బెదిరింపులా...**
- **పోలీసులా... కాంగ్రెస్ పార్టీ సేవకులా**
- **రామగుండం మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బీ.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు కోరుకంటి చందర్ ద్వజం**




జ్యోతి నగర్ ఎన్టిపిసి ఫిబ్రవరి 3 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా తాము చెప్పిన విధంగానే జాఫర్ జామానాకు మించి రామగుండం నియోజకవర్గం లో ఎమ్మెల్యే మాక్కాన్ సింగ్ గుండాయుజం చేస్తున్నాడు... ఎన్నికల్లో బీ.ఆర్.ఎస్ పార్టీ ని ఎద్కోకోలేక బీ.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థులను బెదిరించి గెలిచామని ఎమ్మెల్యే మాక్కాన్ సింగ్ సంబరపడిపోతున్నరని ఈ ఎన్నికల్లో బీ.ఆర్.ఎస్ అంటే కోరుకంటి చందర్ అంటే ఎమిటో చూపిస్తాన ని రామగుండం మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బీ.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు కోరుకంటి చందర్ ద్వజమెత్తారు. మంగళవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో ఎర్పాటు చేసిన విలేఖరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ...బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను పోలీస్ స్టేషన్ ల పిలిపించి కొందరు పోలీసు అధికారులువారిని భయభ్రాంతులకు గురిచేసి నామినేషన్లు విత్ డ్రా చేసుకోవాలనిభయపెడుతున్నరన్నారు.రామగుండం నియోజకవర్గంలో పోలీసులు కాంగ్రెస్పార్టీకి సేవకులుగా మారిపోయారని వారి సేవలో వీరు తరలిస్తున్నారన్నారు. రెండు సంవత్సరాలకాంగ్రెస్ పాలన అంతానియంత దుర్మార్గ పాలన సాగుతోందని మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్కు చరమగీతం పాడుతారన్నారు.ఎన్నికల్లో గెలిచే దమ్ము ధైర్యం లేని మాక్కాన్ సింగ్ మా పార్టీ అభ్యర్థులను భయపెట్టిబెదిరింపులు ఎన్నికలనుండి విత్ డ్రాలు చేయించి సంబరపడిపోతున్నారు అని ఈ ఎన్నికల్లో కోరు కంటి చందర్ అంటే ఏంటో చూపిస్తానని హెచ్చరించారు.పోలీసులు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను పోలీస్ స్టేషన్ లకు పిలిపించి కేసులు పెడతామనిభయపెట్టే సంస్కృతి ఎక్కడైనా ఉందా అని ఆయన ప్రశ్నించారు ఎమ్మెల్యే మక్కాన్సింగ్ చెప్పిన మాటలకు తోకాడిస్తూ పోలీసులు వ్యవహరించడం సిగ్గుచేటన్నారు.రామగుండం కార్పొరేషన్ పరిధిలో ఉన్న ప్రజలు అన్నీ గమనిస్తున్నారనిఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పి బీ.ఆర్.ఎస్ పార్టీకి పట్టం కడతారని అన్నారు. మాజీ డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక్ రావు, నాయకులు గోపు అయులయ్య యాదవ్ నడిపెల్లి మురళీధర్ రావునారాయణదాసు మారుతి, చల్లా రవీందర్ రెడ్డి దుర్గా రావు చెలకలపల్లి శ్రీనివాస్ పిల్లి రమేష్ బుర్ర శంకర్ గౌడ్ బుర్రి వెంకటేష్ ఆవునూరి వెంకటేష్ బచ్చాల రాములు తదితరులు పాల్గొన్నారు.

## పశు సంరక్షణ కోసమే ఉచిత పశు ఆరోగ్య శిబిరం

- **సర్పంచ్ తుల**



కాల్వ శ్రీరాంపూర్/ఫిబ్రవరి 3/ అక్షరం న్యూస్:

పశు సంరక్షణ కోసమే ఉచిత పశు ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించామని పశు యజమానులు సద్వినియోగం చేసుకున్నారని ఉచిత వైద్య శిబిరానికి అపూర్వ స్పందన ఉందని సర్పంచ్ తుల మనోహర్ రావు అన్నారు మండలంలోని మోట్లపల్లి గ్రామంలో పీవీ నరసింహారావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ డాక్టర్ సుధీర్ బాబు ఆధ్వర్యంలో జాతీయ సేవా పథకం 2025 -2026 సంవత్సరంలో భాగంగా ఉచిత పశు వైద్యశిబిరం నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని తుల మనోహర్ రావు రిబ్బన్ కట్టింగ్ చేసి ప్రారంభించారు. నిపుణులైన అధ్యాపక బృందం, నిష్ణాతులైన పశువైద్యులు, వైద్య విద్యార్థులుతో పశువైద్య శిబిరాన్ని నిర్వహించారు. పశువుల కాపరులకు ఉచిత మందులు పంపిణీ చేశారు, పశువులకు గర్భ కోశా వ్యాధి నివారణ చికిత్సలు, దూడలకు నట్టలు నివారణ మందులు పంపిణి, పశుపోషణ సంరక్షణ పై ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పెద్ద రాతుపల్లి పశువైద్యాధికారి డాక్టర్ శైలజ, పశువైద్య డాక్టర్లు ప్రతీప్ రెడ్డి, దీపిక,నీరజ, ప్రణయ్,పండిత్ రెడ్డి, సుజిత్ రెడ్డి, ప్రీతి, గాయత్రి గోపాల మిత్రులు జేఈవో అబ్దుల్ పాషా, పంజాల సురేష్, మూడెత్తుల సదయ్య, గొర్రెల మేకల సొసైటీ అధ్యక్షులు మేకల మల్లేష్ యాదవ్, తదితర డాక్టర్లు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ పిల్లలకు యూనిఫాం పంపిణీ



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /ఫిబ్రవరి -03(అక్షరం న్యూస్ )

ముస్తాబాద్ మండల కేంద్రం లో అంగన్వాడీ కేంద్రం లో ప్రీ స్కూల్ పిల్లలకు ప్రభుత్వం సరఫరా చేసిన యూనిఫామ్స్ ను మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ మట్ట వెంకటేశ్వర్ రెడ్డి పంపిణి చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చిన్న పిల్లలకు కన్నతల్లి తర్వాత అంగన్‌వాడీ టీచరే తల్లి వంటి వారన్నారు. వారిని ప్రేమగా చూసుకుంటూ ప్రాథమిక విద్యను అందించడంలో టీచర్లు కీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. పిల్లలు ఆరోగ్యంగా ఎదగాలని, చిన్నతనం నుంచే బడికి వెళ్లడం అలవాటు చేసుకోవాలనే సదుద్దేశంతో అంగన్‌వాడీ కేంద్రాలు పని చేస్తున్నట్లు తెలిపారు. పిల్లల్లో క్రమశిక్షణ, చక్కటి నడవడిక నేర్పించే విషయంలో అంగన్‌వాడీ టీచర్లు మరింత బాధ్యతగా వ్యవహరించాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు శ్రీనివాస్ గౌడ్, రాజలింగం కొండయ్య ఎడ్ల మహిపాల్ అంగన్వాడి టీచర్ పాల్గొన్నారు

## రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ లో కాంగ్రెస్ అభ్యర్థుల జాబితా ఇదే

జ్యోతి నగర్ ఎన్టిపిసి ఫిబ్రవరి 3 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలకు సంబంధించి కాంగ్రెస్ పార్టీ తమ అభ్యర్థుల జాబితాను అధికారికంగా ప్రకటించింది. మొత్తం 60 డివిజన్లకు అభ్యర్థులను ఎంపిక చేస్తూ సామాజిక వర్గాల సమతుల్యతకు ప్రాధాన్యం ఇచ్చినట్లు పార్టీ నాయకులు తెలిపారు. రామగుండం శాసనసభ్యులు మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ ఈ జాబితా వెల్లడించారు. ఈ మేరకు అభ్యర్థులకు బీఫార్మల్ కూడా మంగళవారం జారీ చేశారు.

కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన అభ్యర్థుల పూర్తి జాబితా ఇలా ఉంది:డివిజన్ -- అభ్యర్థి పేరుమాడిపెల్లి విజయ -- 1వ డివిజన్వెంకట బాబు -- 2ఎం.డి. రహీమ్ -- 3కంకనాల మౌనిక -- 4మటూరి సత్య ప్రసాద్ -- 5జనగామ ప్రియాంక -- 6వేగులాపు రమాదేవి -- 7దావు శారద -- 8తాళ్లపల్లి యుగేందర్ -- 9మారంగుల రమేష్ -- 10పెద్దెల్లి తేజశ్విని -- 11బాబుయ్య -- 12చుక్కాల లావణ్య -- 13శంకర్ నాయక్ -- 14బాతిని స్వరూప -- 15గడ్డం భాగ్యలక్ష్మి -- 16అనుముల స్వరూప -- 17చక్రపాణి -- 18మారేడి సుషీలా -- 19బండా రమేష్ రెడ్డి -- 20బుర్ల లక్ష్మి -- 21కన్నూరి శంకర్ -- 22బెంద్రం సునీత -- 23కోలాని కవిత -- 24సిరిశెట్టి సతీష్ -- 25థంసీర్ తబ్బస్సుమ్ -- 26అమీరా ఫాతిమా -- 27హరిప్రసాద్ -- 28మొహమ్మద్ నస్రీన్ బేగం -- 29ఈసంపల్లి అనూజ -- 30షాహిదా -- 31పసుల రమాదేవి -- 32మెరుగూ భూలక్ష్మి -- 33స్వప్న ప్రియ -- 34జంగపల్లి రమాదేవి -- 35కల్వాల పద్మావతి -- 36మిర్జా ఫజల్ -- 37నెల్లకంటి రాము -- 38తిప్పారపు మనస -- 39అడెపు దశరథం -- 40డా. అనిల్ కుమార్ -- 41పాతిపెల్లి కావ్య -- 42దొంతుల శ్రీనివాస్ -- 43గాజుల కిరణ్ -- 44కూటం సతీష్ -- 45మహాంకాళి స్వామి -- 46దాసరి సాంబమూర్తి -- 47రేణుకుంట్ల నిర్మలాదేవి -- 48శాంతోష్ రావు -- 49దులికట్ట సతీష్ -- 50గన్నుముక్కుల మహాలక్ష్మి -- 51బాలరాజు కుమార్ -- 52గాట్ల రమేష్ -- 53ఎం.డి. ముస్తఫా -- 54బొంతల సుకన్య -- 55కొమ్మి స్వప్న -- 56పాతిపెల్లి ఎలయ్య -- 57మేకాల హరికృష్ణ -- 58సనా ఫక్రుద్దీన్ -- 59ఆనంద్ స్వరూప -- 60కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల ఎంపికపై స్థానిక నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఈ ఎన్నికల్లో బరిలో నిలుస్తున్నామని పేర్కొన్నారు.రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలమైన పోటీ ఇవ్వబోతున్నట్లు రాజకీయ వర్గాలు అంచనా వేస్తున్నాయి .

# ప్రజలు బీ.ఆర్.ఎస్ పార్టీ పాలన కోరుతున్నారు

- కాంగ్రెస్‌నుప్రజాలంతా అస్యహించుకుంటున్నారు
- రామగుండం మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బీ.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు కోరుకంటి చందర్

జ్యోతి నగర్ ఎన్టిపిసి ఫిబ్రవరి 3 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం ప్రజలంతా కేసీఆర్ బీ.ఆర్.ఎస్ పాలన ను కోరుతున్నరని రెండేళ్ల కాంగ్రెస్ పరిపాలనలో ప్రజలు విసిగిపోయారని కార్పోరేషన్ ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరడం ఖాయమని రామగుండం మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బీ.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు కోరుకంటి చందర్ అన్నారు. మంగళవారం కార్పోరేషన్ పరిధి 43 వ డివిజన్ లో మాజీ ఎమ్మెల్యే చందర్ బీ.ఆర్.ఎస్ పార్టీ మేయర్ అభ్యర్థి కాల్వల నారాయణ కలసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అబద్దాలు మట్లస పూరిత హామిలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ని ప్రజలంతా అస్యహించు కుంటున్నారని అన్నారు. రామగుండం నియోజకవర్గం లో గత రెండు సంవత్సరాలుగా





కుల్చివేతలు కమీషన్లు ఎమ్మెల్యే కు కాంగ్రెస్ పార్టీ నేతలకు దిన్యచర్యగా మారిందన్నారు. ప్రశ్నిస్తే కేసులు పెట్టడూ వారికి ఎ్రిఎాటిగా వారిందన్నారు. రామగుండం కార్పోరేషన్ ప్రజలంతా కాంగ్రెస్ మట్లసాపూరిత పాలనకు చరమగీతం పాడేందుకు సిద్దంగా ఉన్నారన్నారు. రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో చిరు వ్యాపారులు దుకణాలు కుల్చి వారిని రోడ్డుపారేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ కే దక్కుతుందన్నారు.రెండేళ్లలో కూల్చివేతలు, విధ్వంసాలపై ప్రజల్లోకి తీసుకుపోవాలన్నారు.రామగుండం నగర పాలక సంస్థలో ఎన్నికల్లో గులాబీ జెండా ఎగిరేసేందుకు సిద్దంకావాలన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మట్లస పూరిత హామిలకు నీలదీందుకు ప్రజలు సిద్దంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమం లో నాయకులు గోపు అయులయ్య యాదవ్ నడిపెల్లి మురళీధర్ రావు పెంట రాజేష్ నారాయణదాసు మారుతి బుర్రి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

# నామినేషన్ల ఉపసంహరణ పకడ్బందీగా చేపట్టాలి

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల జిల్లా /బెల్లంపల్లి /ఫిబ్రవరి 3 /అక్షరం న్యూస్–

2వ సాధారణ మున్సిపల్ ఎన్నికలలో భాగంగా నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అధికారులను ఆదేశించారు. మంగళవారం బెల్లంపల్లి మున్సిపల్ పరిధిలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాన్ని సందర్శించిన ఆయన, మున్సిపల్ కమిషనర్ సంపత్‌తో కలిసి నామినేషన్ల ఉపసంహరణ, అభ్యర్థుల తుది జాబితా తయారీ ప్రక్రియను పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బెల్లంపల్లి మున్సిపల్ పరిధిలోని 34 వార్డులకు సంబంధించి ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపారు. నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియను నిర్దేశిత సమయంలోగా పూర్తి చేసి, ఎన్నికల నిబంధనల ప్రకారం పోటీలో ఉండే అభ్యర్థుల తుది జాబితాను ప్రకటించాలని అధి,కారులకు సూచించారు. నామినేషన్ ప్రక్రియ పారదర్శకంగా ఉండేందుకు ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి, మొత్తం ప్రక్రియను వీడియోగ్రఫీ చేయడం జరిగిందని తెలిపారు.ఫిబ్రవరి 11న పోలింగ్ నిర్వహించనున్నట్లు, అవసరమైతే 12న రీపోలింగ్, 13న ఓట్ల లెక్కింపు ప్రక్రియ చేపట్టి గెలుపొందిన అభ్యర్థుల ప్రకటన జరుగుతుందని కలెక్టర్ వివరించారు. మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో కంట్రోల్ రూమ్ (ఫోన్ నం. 08736-250501) ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎన్నికలకు సంబంధించిన సమాచారం, ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనపై ఫిర్యాదుల కోసం ఈ నంబర్‌ను సంప్రదించవచ్చని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని స్పష్టం చేశారు.అనంతరం బెల్లంపల్లి పట్టణంలోని బజార్ ఏరియాలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పంపిణీ కేంద్రం, ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. అలాగే రామ్‌నగర్ ప్రాంతంలో నిర్మాణంలో ఉన్న మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల భవన నిర్మాణ పనులను సందర్శించి త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయ భవన నిర్మాణ పనులను పరిశీలించి వంటశాలసహ మిగతా పనులు వేగవంతం చేసి ప్రారంభానికి సిద్ధం చేయాలని సూచించారు.





# విద్యార్థుల చేనేత మగ్గం సందర్శన

కాల్వ శ్రీరాంపూర్ / ఫిబ్రవరి 3 / అక్షరం న్యూస్:మండలంలోని పెగడపల్లి గ్రామంలోని సన్‌షైన్ స్కూల్ విద్యార్థులు మండల చేనేత కార్మికులు గోలి రమణయ్య ఆధ్వర్యంలో నడుస్తున్న చేనేత మగ్గాన్ని విద్యా విహారయాత్రగా మంగళవారం సందర్శించారు.ఈ సందర్భంగా విద్యార్థులు చేతిపనితో వస్త్రాలు ఎలా తయారు చేయబడుతాయో ప్రత్యక్షంగా చూశారు.హ్యాండ్లూమ్‌పై కార్మికులు ఎంతో నైపుణ్యంతో, శ్రమతో పనిచేసే విధానాన్ని వారు ఆసక్తిగా పరిశీలించారు.విద్యార్థుల సర్వతోముఖ అభివృద్ధినే ప్రధాన లక్ష్యంగా సన్‌షైన్ స్కూల్, పెగడపల్లి పనిచేస్తూ, తరగతి గదుల్లో పాఠ్యాంశాలతో పాటు ఇలాంటి ప్రాయోగిక, అనుభవాత్మక విద్యా కార్యక్రమాలకు విశేష ప్రాధాన్యత ఇస్తోంది. ఇటువంటి విద్యా విహారయాత్రల ద్వారా విద్యార్థుల్లో పరిశీలనా శక్తి, ప్రశ్నించే తత్వం, సమాజంపై అవగాహన పెంపొందించడమే కాకుండా వారి వ్యక్తిత్వ వికాసానికి కూడా దోహదపడుతోంది.ఈ



సందర్శన సందర్భంగా విద్యార్థులు అక్కడ పనిచేసే చేనేత కార్మికులతో మాట్లాడి, వారి దైనందిన జీవితం, కష్టాలు మరియు శ్రమ గురించి తెలుసుకున్నారు.

ఈ సందర్శన ద్వారా చేనేత పరిశ్రమ ప్రాధాన్యతను, భారతదేశ సంప్రదాయ కళల విలువను విద్యార్థులు మరింతగా అవగాహన చేసుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ సయ్యద్ నసీర్ విద్యార్థులతో మాట్లాడుతూ, చేనేత వస్త్రాల ప్రాముఖ్యతను వివరించారు. ప్రతి ఒక్కరూ హ్యాండ్లూమ్ వస్త్రాలకు ప్రాధాన్యత ఇవ్వాలని, అలా చేయడం ద్వారా మన సంప్రదాయాలను కాపాడడంతో పాటు అనేక కుటుంబాల జీవనోపాధికి సహకరించినట్లవుతుందని ఆయన పేర్కొన్నారు.ఈ విద్యా పర్యటన విద్యార్థులకు జ్ఞానవంతంగా, ప్రేరణాత్మకంగా ఉండి వారి సర్వతోముఖ అభివృద్ధికి ఎంతో ఉపయోగపడింది. ఈ పర్యటనలో గోలి శ్రీకాంత్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలోఘనంగా సీఎం కప్ క్రీడలు ప్రారంభం



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్), ఫిబ్రవరి 03:

గ్రామీణ ప్రాంత విద్యార్థులు, యువత క్రీడల్లో రాణించడానికి పట్టుదలతో సాధన చేయాలని సీఎం కప్ క్రీడల స్పెషల్ ఆఫీసర్ మహ్మద్ అబ్దుల్ షఫీ అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రెండు రోజుల పాటు జరిగే సీఎం కప్ క్రీడలు మంగళవారం ప్రారంభమయ్యాయి. సీఎం కప్ క్రీడలలో విద్యార లు, యువతకు కబడ్డీ, వాలీబాల్, ఖో-ఖో ఆటలను నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమానికి సీఎం కప్ క్రీడల స్పెషల్ ఆఫీసర్ మహ్మద్ అబ్దుల్ షఫీ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ క్రీడలతో మానసిక ఉల్లాసం తో పాటు స్నేహ భావం పెరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో ఎంపిడివో గార్లపాటి శ్రీనివాసులు, ఎంఇవో రఘునందన్ రెడ్డి, ఎస్ఐ దూదిమెట్ల సరేష్, సర్పంచ్ బొల్లం ఉమారాణి, పాఠశాల ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయుడు బాల్నే నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

## ప్రచారంలో దూసుకుపోతున్న బిఆర్ఎస్ అభ్యర్థి కామిరెడ్డి క్రాంతి

- ప్రాణం ఉన్నంతవరకు ప్రజాసేవకై పనిచేస్తా..
- వార్డులోని సమస్యలను పరిష్కరిస్తా.
- మీ అమూల్యమైన ఓటును కారు గుర్తుకువేసి భారీ మెజార్టీతో గెలిపించాలి.




హుస్నాబాద్/సిద్దిపేటఫిబ్రవరి 03(అక్షరం న్యూస్)

మున్సిపల్ ఎన్నికల్లో ప్రచారాలు జోరందుకున్నాయి. ఒక వైపు పార్టీ అభ్యర్థులు మరోవైపు స్వతంత్ర అభ్యర్థులు రంగంలోకి దిగారు. అలాగే హుస్నాబాద్ మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ 16వ వార్డ్ అభ్యర్థిగా పోటీలో ఉన్న కామిరెడ్డి క్రాంతి కుమార్ ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా గత కెసిఆర్ ప్రభుత్వంలో చేపట్టిన సంక్షేమ పథకాలను ఓటర్లకు తెలియజేస్తూ కెసిఆర్ ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి గురించి ప్రజలకు వివరిస్తూ మున్సిపాలిటీ వార్డు అభివృద్ధికి బిఆర్ ఎస్ 16వ వార్డ్ అభ్యర్థి గా మీ ముందుకు వస్తున్నానని అన్నారు.ఓటర్ మహాశయులు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని వారు కోరారు. తాను గెలిచిన వెంటనే 16 వ వార్డ్ సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

## పెద్దపల్లి మున్సిపల్ ఎన్నికల బరిలో 157 మంది

- 36 స్థానాల్లో కాంగ్రెస్, 35 స్థానంలో టిఆర్ఎస్ పోటీ
- 26 స్థానాల్లో బిజెపి 23 స్థానాల్లో ఏఐఎఫ్బి పోటీ




పెద్దపల్లి, ప్రతినిధి ఫిబ్రవరి 3 అక్షరం న్యూస్,

పెద్దపల్లి మున్సిపాలిటీ ఎన్నికల్లో రాజకీయ వేడి పెరిగింది. ఫైనల్ అభ్యర్థుల జాబితా విడుదల కావడంతో ఎన్నికల బరిలో మొత్తం 36 వార్డుల్లో కొంతమంది అభ్యర్థులు తమ నామినేషన్ ఉపసంహరించుకోవడంతో చివరగా 157 మంది అభ్యర్థులు నిలిచినట్లు అధికారులు వెల్లడించారు. కాంగ్రెస్, టీఆర్ఎస్ (బీఆర్ఎస్) మధ్య ప్రధాన పోటీ కొనసాగుతుండగా, ఏఐఎఫ్‌బీ పార్టీ మధ్యలో బలమైన శక్తిగా ఎదిగి కీలక పాత్ర పోషించే స్థితిలో ఉంది.పార్టీ--వైజ్‌గా చూస్తే కాంగ్రెస్ 36 మంది, టీఆర్ఎస్ 35 మంది అభ్యర్థులతో దాదాపు సమాన బలంతో బరిలో ఉన్నాయి. బీజేపీ 26 మంది అభ్యర్థులతో మూడో శక్తిగా పోటీ చేస్తుండగా, ఏఐఎఫ్‌బీ 23 మంది అభ్యర్థులను నిలిపి పలు వార్డుల్లో గట్టి పోటీ ఇస్తోంది. జనసేన 6, ఏఐఎంఐఎం, సీపీఐ చెరో 3, బీఎస్పీ ఒకరు, ఇతర పార్టీలు 4 మంది అభ్యర్థులను రంగంలోకి దింపాయి. ఇక 20 మంది స్వతంత్ర అభ్యర్థులు ఫలితాలను ప్రభావితం చేసే స్థితిలో ఉన్నారు.వార్డు--వైజ్‌గా పోటీ స్థితిని పరిశీలిస్తే1వ వార్డు--4, 2వ--7, 3వ--4, 4వ--5, 5వ--6, 6వ--5, 7వ--8, 8వ--5, 9వ--4, 10వ--5, 11వ--3, 12వ--3, 13వ--4, 14వ--4, 15వ--5, 16వ--3, 17వ--4, 18వ--3, 19వ--2, 20వ--4, 21వ--6, 22వ--3, 23వ--4, 24వ--4, 25వ--9, 26వ--6, 27వ--4, 28వ--2, 29వ--4, 30వ--4, 31వ--3, 32వ--5, 33వ--4, 34వ--5, 35వ--3, 36వ--3 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు.అత్యధికంగా 25వ వార్డులో 9 మంది, 7వ వార్డులో 8 మంది పోటీ చేస్తుండగా, 19వ, 28వ వార్డుల్లో కేవలం ఇద్దరేసి అభ్యర్థులతోనే పోటీ కొనసాగుతోంది. రాజకీయంగా పరిశీలిస్తే కాంగ్రెస్--టీఆర్ఎస్ మధ్య నేరుగా పోటీ కొనసాగుతున్నప్పటికీ, పలు వార్డుల్లో ఏఐఎఫ్‌బీ ప్రభావం ఫలితాలను తారుమారు చేసే అవకాశముందని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

# దళితుడిననే నాపై దుష్ప్రచారం..

- దళితులను రాజకీయసమాధి చేయాలనే కొందరు అగ్రవర్ణాల కుట్ర
- ఆశించి సేవలు చేయలేదు ఆశయం తో చేశా మడిపెల్లి మల్లేష్

జ్యోతి నగర్ ఎన్టిపిసి ఫిబ్రవరి 3 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ ఒకటో డివిజన్ నుంచి ఏకగ్రీవంగా ఎన్నికైన మడిపల్లి మల్లేష్ స్థానికులకు బహిరంగ లేఖ రాశారు. ఒకటో డివిజన్ ప్రజలకు తనపై జరుగుతున్న దుష్ప్రచారం లో నిజా నిజాలు వివరించారు1 వ డివిజన్ ప్రజలకు నమస్కరిస్తూ తెలియజేయునది ఏమనగా... భారత రాజ్యాంగం అనుసరించి ఎలక్షన్ లలో ఎవరైనా ఎంతటివరైనా 18 సంవత్సరాలు నిండిన ప్రతి వ్యక్తి పోటీకి అర్హులు. ఇది బాబాసాహెబ్ అంబేద్కర్ అందించిన గొప్ప వరం. ఇంతటి అవకాశాన్ని నాతోపాటు పేద ధనిక బేధం లేకుండా పోటీ చేయాలి గెలువాలి అనేదే నా కోరిక. నేను పదవి ఉంటేనే సేవ చేస్తా లేదంటే లేదు అని ఏనాడూ అనుకోలేదు. నేను గతంలో కార్పొరేటర్ గా పోటీ చేసినప్పుడు స్వల్ప ఓట్లతో ఓడినా నా సేవను ఆపలేదు. పేద బడుగు బలహీన వర్గాల కోసం రాత్రనక పగలనక సేవ చేశా చేస్తున్నాను కూడా ఏనాడూ కూడా పదవిని గూర్చి ఆలోచించలేదు. కానీ నా సేవను గుర్తించిన డి వి జ న్ ప్ర జ ల



ఒ త్తి డి వే ం ర కే పోటీ చేశాను. నాతో పాటు నా సహోదరులు ఎందరో పోటీలో ఉన్నారు. అంతమందిని నేను స్వయంగా అభినందించాను కూడా... గెలుపు ఓటమనేది ఒక్కరే పోటీలో ఉంటే రాదు. అలా ఉంటే గెలుపుకు అర్థం ఉండదు సరైన పోటీదారులు ఉన్నప్పుడే మనం మన సేవలు ఎంతవరకు గుర్తించారనేది తెలుస్తుంది. అంతే గాని ఇలాంటి చిల్లర రాజకీయాలు చేయను గాక చేయను. పాపం పొట్టచేతబట్టుకొని బతుకుదెరువుకు వచ్చిన తమ్ముడు అతడు. తాను పోటీ చేస్తున్నాడు అంటే సంతోషించా...కానీ తమ్ముడు ఎందుకో మనసు మార్చుకొని నావద్దకు వచ్చి నేను పోటినుండి విరమించుకుంటున్నానని చెప్పినప్పుడు ఎందుకు అని అడుగగా అన్న డివిజన్ అభివృద్ధి కి నేను సరిపోను మీలాంటి సేవగుణం కలిగినవాళ్లే కావాలని చెప్పి నన్ను ఒప్పించాడు. వీడియో కూడా అప్లోడ్ చేశాడు. కానీ అంతలోనే వారి కుటుంబాన్ని అడ్డుపెట్టుకొని కొందరు అగ్రవర్ణ కుట్రదారులు నాపై పథకం ప్రకారం నన్ను అబాసుపాలు చేయచూస్తున్నారు. గెలుపు ఓటములు దైవాదీనాలు కుట్రలతో కుతంత్రాలతో ఒక దళితున్నైనా నన్ను తొక్కిపెట్టాలని చూడడం అమానుషం. పదవి కావాలంటే నేనే స్వయంగా ఇచ్చేవాడినికదా ఇంత రాజకీయం ఎందుకు గతంలో నేను కరోనా సమయంలో నిత్యావసర వస్తువులు పంచుతున్నప్పుడు కొందరు వ్యక్తి గత ప్రాబల్యం పెంచుకోవడం కోసం నన్ను సంప్రదించి నేనిచ్చిన నిత్యావసర సరుకులను పంచినప్పుడు కూడా నేనెప్పుడూ ఎక్కడ ప్రస్థావించలేదు. ఎందుకంటే సేవ ఎవరు చేసిన సేవే కదా అని వ్యక్తిగత ప్రాభల్యం పెంచుకోవడం నా అభిమతం కాదు... సేవే నా దృక్పధం...పదవులు ఎప్పుడు శాశ్వతం కాదు... సేవే శాశ్వతం... ఆ దిశగానే నా పయనం అని మీకు తెలియజేస్తున్నాను. అని ఆ లేఖలో పేర్కొన్నారు.


## కోతుల దాడిలో వ్యక్తికి తీవ్ర గాయాలు



కాల్వ శ్రీరాంపూర్ / ఫిబ్రవరి 3 / అక్షరం న్యూస్:

కోతుల దాడిలో వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి మండలంలోని మీర్జంపేట గ్రామానికి చెందిన కాల్వల శ్రీనివాస రెడ్డి అనే వ్యక్తి పై అదే గ్రామం కోతుల మంద దాడి చేయగా, అతిని ఏడుమ కాలు, కుడి చెయ్యి విరిగినట్లు స్థానికులు తెలిపారు. ప్రథమ చికిత్స కొరకు జమ్మికుంట హాస్పిటల్ కు తరలించి, మెరుగైన వైద్య చికిత్స కోసం హైదరాబాద్ తీసుకువెల్లినట్లు వారు తెలిపారు. మండల కేంద్రంలో ప్రతి గ్రామంలో కోతుల దాడులు జరుగుతూనే ఉన్నాయి, సంబంధిత అధికారులు కోతుల మందుల నుండి గ్రామస్తులను కాపాడాలని కోరుకుంటున్నారు.

## కన్నాల మాజీ ఎంపీటీసీ దేవి స్రవంతి మాజీ పోలీస్ దేవి లక్ష్మీ నరసయ్య దంపతులకు ప్రతిష్టాత్మక అవార్డు..



జ్యోతి నగర్ ఎన్టిపిసి ఫిబ్రవరి 3 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ప్రత్యేక తెలంగాణ కోసం ఆనాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో విద్యార్థుల బలిదానాలకు చలించి తెలంగాణ రావాలని తాను సైతం పోలీసు ఉద్యోగానికి రాజీనామా చేసి తెలంగాణ వచ్చేదాకా పోరాటం చేయడం జరిగింది.. తెలంగాణ వచ్చాక అప్పటి టీఆర్ఎస్ కెసిఆర్ దొరల ప్రభుత్వం నేటి కాంగ్రెస్ ప్రభుత్వాలు గుర్తించకపోయినా సామాజిక స్వచ్ఛంద సేవలు చేస్తూ . ఎవరికి ఏ అపద వచ్చిన తన వంతు సహాయం చేస్తూ. వీలైతే ఫోన్ మాట సహాయం చేస్తూ సేవ రంగంలో అందరికీ ఆదర్శంగా నిలుస్తున్న దేవి లక్ష్మీ నరసయ్య స్రవంతి దంపతులకుమధర్ థెరిస్సాస్ఫూర్తి సేవా పురస్కారం ప్రకటిస్తూ వసుంధర విజ్ఞాన వికాస మండలి అనుబంధ సంస్థ వైద్యుల గ్లోబల్ ఫౌండేషన్ నిర్ణయించింది ... ఈ యొక్క సేవ పురస్కారాన్ని హైదరాబాద్ రవీంద్రభారతిలో జరిగే కార్యక్రమంలో అందుకోబో తున్నందుకు మాకు చాలా సంతోషంగా ఉందని దేవి స్రవంతి లక్ష్మీ నరసయ్య దంపతులు అన్నారు.

### విద్యార్థులను వార్షిక పరీక్షలకు

# ప్రోత్సహించేలా ప్రత్యేక ప్రేరణ-అవగాహన తరగతులు

- జిల్లా అదనపు కలెక్టర్ పి. చంద్రయ్య

మంచిర్యాల జిల్లా /మంచిర్యాల /ఫిబ్రవరి 3 /అక్షరం న్యూస్–

10వ తరగతి చదువుతున్న విద్యార్థులను వార్షిక పరీక్షలకు ప్రోత్సహించేలా ప్రత్యేక ప్రేరణ--అవగాహన తరగతులు నిర్వహించడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని వెనుకబడిన తరగతుల సంక్షేమ వసతి గృహంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక తరగతులకు ఆయన హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి భాగ్యవతి, జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్, జిల్లా విద్యాధికారి ఎస్. యాదయ్య, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి నీరటి రాజేశ్వరి, ఏటిడిఓ సురేష్, టీఎన్జీఓస్ ప్రతినిధి గడియారం శ్రీహరి, మానసిక వైద్య నిపుణులు సునీల్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు





కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 10వ తరగతి విద్యార్థులు ప్రతి ఒక్కరూ ఉన్నత లక్ష్యాన్ని నిర్దేశించుకొని, ఆసక్తితో చదివి, పట్టుదలతో కృషి చేసి మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. ఇలా సాధించిన విజయాలు త ల్లి ద ం డ్రు ల కు, పాఠశాలలకు, జిల్లాకు మంచి పేరు తీసుకువస్తాయని అన్నారు. ప్రేరణ-- అవగాహన తరగతులను విద్యార్థులు పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని, విషయ నిపుణులైన ఉపాధ్యాయులు ఇచ్చే సూచనలు, మెలకువలను పాటిస్తూ అన్ని సబ్జెక్టుల్లో మెరుగైన మార్కులు సాధించాలని సూచించారు. వార్షిక పరీక్షల ఫలితాల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించి మంచిర్యాల జిల్లాను రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలపాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో వసతి గృహ సంక్షేమాధికారి ధర్మానంద్ గౌడ్, ఉపాధ్యాయులు, వసతి గృహ సంక్షేమ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## క్రీడల వల్ల విద్యార్థులకు మానసిక ప్రశాంతత లభిస్తుంది

- విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు కూడా ప్రాధాన్యమే.
- జమ్మికుంట మండలం విద్యాధికారిని మంతెన హేమలత.
- ముగిసిన సీఎం కప్ మండల స్థాయి పోటీలు.



కరీంనగర్/జమ్మికుంట/ఫిబ్రవరి 03/అక్షరం న్యూస్:

జమ్మికుంట మండల స్థాయి సీఎం కప్ క్రీడా పోటీల ముగింపు కార్యక్రమం మంగళవారం ఉత్సాహంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాశాఖ అధికారి (ఎంఈవో) హేమలత హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఆరోగ్యంగా ఉండాలంటే క్రీడలు అత్యంత అవసరమని అన్నారు. క్రీడల వల్ల శారీరక దారుఢ్యంతో పాటు మానసిక ప్రశాంతత కూడా లభిస్తుందని పేర్కొన్నారు. విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు కూడా ప్రాధాన్యమే అని అన్నారు. అలాగే గెలుపోటములను సమానంగా స్వీకరించాలన్నారు. ఓటమి ఎదురైనప్పుడు నిరాశ చెందకుండా మరింత కృషి చేసి విజయం సాధించే దిశగా ముందుకు సాగాలని క్రీడాకారులకు సూచించారు. క్రీడా పోటీల్లో ఎంపికైన విద్యార్థులు నియోజకవర్గ స్థాయిలో రాణించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ కోరపల్లి ప్రిన్సిపల్ కేతిరి శ్రీనివాస్ రెడ్డి, ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ శ్రీలత, పిడి శ్రీనివాస్, రేణుక, ప్రేమలత, ఉమ, మంగ, అప్స, కృష్ణవేణి, ఓం ప్రకాష్, భగత్, పాల్గొన్నారు.



## విద్యార్థులకు నాణ్యమైన భోజనం, మెరుగైన సదుపాయాలు కల్పించాలి: జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



మంచిర్యాల జిల్లా /కాసిపేట /ఫిబ్రవరి 3 /అక్షరం న్యూస్–

జిల్లాలోని పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కాసిపేట మండల కేంద్రంలో ఉన్న కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్, పాఠశాలలో కొనసాగుతున్న అదనపు గదుల నిర్మాణ పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించిన ఆయన, ప్రభుత్వం నిర్ణయించిన మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారాన్ని విద్యార్థులకు అందించాలని, వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాలకు మంజూరైన భోజనశాల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం మండలంలోని రేగులగూడ గ్రామంలో ఉన్న గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాలను సందర్శించిన కలెక్టర్, అక్కడ పాఠశాలకు మంజూరైన అదనపు గదుల నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించారు. పాఠశాలలో విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకుని, అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు.



## రామగుండం అంజనాద్రి గుట్టపై బి ఫామ్ లకు ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ దంపతులు




జ్యోతి నగర్ ఎన్టిపిసి ఫిబ్రవరి 3 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ రామగుండం పవర్ హౌస్ గడ్డపై ఉన్న అంజనాద్రి గుట్టపై ఉన్న శ్రీ ధనుర్ బాణ రామాంజనేయ స్వామి ఆలయంలో, సప్తగిరి కాలనీ లోని శివాలయంలో రామగుండం మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని 60 డివిజన్ల కాంగ్రెస్ పార్టీ కార్పోరేటర్ అభ్యర్థుల 'బి' ఫారమ్‌లకు మంగళవారం రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ , ఆయన సతీమణి మనాలి ఠాకూర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వేద మంత్రోచ్చారణల మధ్య పూజా కార్యక్రమాలు నిర్వహించి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయానికి స్వామివారి ఆశీస్సులు కోరారు. ప్రజల ఆశీర్వాదంతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు భారీ మెజారిటీతో గెలిచి రామగుండం నగర అభివృద్ధికి కృషి చేయాలని రాజ్ ఠాకూర్ దంపతులు ఆకాంక్షించారు.



# పెద్దపల్లి మున్సిపల్ బరిలో భయపెడుతున్న "సింహం"..!?

## బ్రెయిన్ లో బ్లడ్ స్లాట్ వ్యాధితో కొత్తూరి సువర్ణ

- హుజురాబాద్ బీసీ జేఏసీ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేత.
- బీసీ జేఏసీ గౌరవ అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్.



కరీంనగర్/హుజురాబాద్/ ఫిబ్రవరి 03/ అక్షరం న్యూస్:

హుజురాబాద్ మండలంలోని కనకలగిద్ద గ్రామానికి చెందిన బ్రెయిన్ లో బ్లెడ్ స్లాట్ వ్యాధి తో తీవ్ర అనారోగ్యానికి గురి అయిన కొత్తూరి సువర్ణ-జీవన్ కుమార్ కు హుజురాబాద్ బీసీ జేఏసీ, గౌరీశెట్టి మధురమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో మంగళవారం రోజు వారి స్వగృహానికి వెళ్లి ఆర్థిక సహాయము అందజేశారు. ఈ సందర్భంగా బీసీ జేఏసీ గౌరవాధ్యక్షులు చందుపట్ల జనార్ధన్ మాట్లాడుతూ..పేద కుటుంబానికి చెందిన కొత్తూరు జీవన్ కుమార్ లక్షల రూపాయలు అప్పుగా తెచ్చి గత సంవత్సరము హైదరాబాద్ లోని కేర్ హాస్పిటల్లో మెరుగైన శస్త్ర చికిత్స చేయించినప్పటికీ తన భార్య కొత్తూరి సువర్ణ పూర్తిగా కోలుకోలేదని ఆవేదన వ్యక్తం చేయడం చాలా బాధగా ఉందన్నారు. ఈ విషయం తెలుసుకున్న తాము వారి కుటుంబాన్ని సందర్శించి మా వంతుగా ఆర్థిక సహాయాన్ని అందించినప్పటికీఅనారోగ్యంతో బాధపడుతూ, లేవలేని స్థితిలో ఉన్నటువంటి కొత్తూరి సువర్ణ కుటుంబాన్ని ఆదుకోవ డానికి దాతలు, సంఘ సేవకులు సహృదయంతో ముందుకు రావాలని కోరుతూ 9492300284 సెల్ నెంబర్ కు విరాళాలు పంపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో ఉపసర్పంచుల ఫోరం హుజురాబాద్ మండలం అధ్యక్షులు వన్నాల శివాజీ, గౌరిశెట్టి మధురమ్మ ట్రస్ట్ నిర్వాహకులు గౌరీశెట్టి జగదీశ్వర్, బీసీ జేఏసీ అధ్యక్షులు సందేల వెంకన్న, ప్రధాన కార్యదర్శిఇప్పకాయల సాగర్, తాళ్లపల్లి అమరేందర్, పల్లె సతీష్ గౌడ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## హుజూరాబాద్,జమ్మికుంట మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తున్నాం..ప్రణవ్..

- అభ్యర్థులకు దిశా-నిర్దేశం చేసిన ప్రణవ్.
- గెలుపే మన లక్ష్యం.



కరీంనగర్/హుజురాబాద్/ఫిబ్రవరి 03/అక్షరం న్యూస్:

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక సంక్షేమ పథకాలను,అభివృద్ధి పనులను కొనసాగించామనీ దీన్ని ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లాలని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ కోరారు.మున్సిపల్ ఎన్నికల్లో అనుసరించాల్సిన విధానాలపై కౌన్సిలర్ గా పోటీ చేసే అభ్యర్థులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి,వారికి దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో ఉచిత బస్,200 యూనిట్ల ఉచిత విద్యుత్,సన్న బియ్యం,రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇళ్లు లాంటి అనేక సంక్షేమ పథకాలు అందజేశామని ఈ పథకాలను ప్రజలకు చెప్పాలని సూచించారు.ఎవ్వరూ అజాగ్రత్తగా ఉండొద్దని,గట్టిగా కష్టపడి విజయతీరాలకు చేరాలని సూచించారు.ఈ కార్యక్రమంలో హుజూరాబాద్,జమ్మికుంట మున్సిపల్ అభ్యర్థులు,నాయకులు పాల్గొన్నారు.

## చల్లా నర్సయ్యకు ఘన నివాళి..



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 3 (అక్షరం న్యూస్).

తల్లాడ పట్టణ సిపిఎం పార్టీ ఉద్యమ నాయకుల్లో ఒకరైన చల్ల నరసయ్య 92 సంవత్సరాలు వారికి నలుగురు కుమారులు ఇద్దరు కుమార్తెలు ఈ రోజు వరకు కూడా సిపిఎం పార్టీని అడ్డుపెట్టుకొని ఉన్న నరసయ్య నిన్న రాత్రి తుది శ్వాస విడిచారు వారికి వారి కుటుంబ సభ్యులకు సిపిఎం పార్టీ ఎప్పుడు అన్నదండలుగా ఉంటుందని తెలియజేస్తూ వారికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ నరసయ్య కి సిపిఎం పార్టీ మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వర రావు పార్టీ జెండా కప్పి నివాళులర్పించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంలో వారు మాట్లాడుతూ సిపిఎం పార్టీ ఈరోజు తల్లాడ మండలంలో తల్లాడ పట్టణంలో ఉన్నది అంటే దానిలో ప్రధాన బాధ్యులు చల్లా నర్సయ్య గారు ఆరోజు చేసిన పోరాటాలు ఆరోజు చేసిన కార్యక్రమాలు ప్రధాన ఆదర్శం అని ఈరోజు యువత వాటిని ఆదర్శంగా తీసుకొని సిపిఎం పార్టీ ఉద్యమాల్లోకి రావాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు నల్లమోతు మోహన్ రావు తమ్మిశెట్టి శ్రీనివాసరావు చల్లా నాగేశ్వరరావు సత్తెనపల్లి నరేష్ షేక్ మస్తాన్ గాలి వెంకటాద్రి సిఐటియు బాధ్యులు పెరిక శ్రీనివాసరావు సిపిఐ మండల కార్యదర్శి ఓర్సు రమేష్ తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.





- మూడు పార్టీల్లో కలకలం...
- కవిత వ్యూహంతో ఐఎఫ్‌బీ కొత్త రాజకీయ కేంద్రం

దొమ్మటి రాజేష్, అక్షరం ప్రతినిధి పెద్దపల్లి;

పెద్దపల్లి మున్సిపల్ ఎన్నికలు రోజురోజుకు రాజకీయ ఉత్కంఠను పెంచుతున్నాయి. మొదట కాంగ్రెస్--బీఆర్ఎస్ మధ్యే పోటీ ఉంటుందని భావించిన సమీకరణాలు ఇప్పుడు పూర్తిగా మారిపోయాయి. ఇండియన్ ఫార్వర్డ్ బ్లాక్ (ఐఎఫ్‌బీ) పార్టీ సింహం గుర్తుతో ఒకేసారి 23 వార్డుల్లో బలమైన అభ్యర్థులను నిలబెట్టడంతో పెద్దపల్లి రాజకీయాల్లో కొత్త పవర్ సెంటర్ రూపుదిద్దుకుంటోంది.36 వార్డుల పోరు... 23 చోట్ల సింహం దూకుడుమొత్తం 36 వార్డులున్న పెద్దపల్లి మున్సిపల్ పరిధిలోకాంగ్రెస్ -- 36 వార్డులుబీఆర్ఎస్ -- 35 వార్డులుబీజేపీ -- 26 వార్డులుపోటీ చేస్తుండగా, ఐఎఫ్‌బీ 23 వార్డుల్లో సింహం గుర్తుతో బరిలో నిలవడం ఈ ఎన్నికలను త్రిముఖ రాజకీయ సమరంగా మార్చింది.



### కవిత రాజకీయ వ్యూహం... బీఆర్ఎస్ పరిధిని దాటి

ఈ ఎన్నికల్లో జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పాత్ర ప్రత్యేకంగా మారింది.బీఆర్ఎస్ పార్టీ పరిమితులకు అతీతంగా, మున్సిపల్ రాజకీయాలను స్వతంత్రంగా ప్రభావితం చేసే వ్యూహకర్తగా కవిత ముందుకు రావడం గమనార్హం.కాంగ్రెస్ అసంతృప్తులు, బీఆర్ఎస్ నుంచి దూరమైన నేతలు, బీజేపీలో అవకాశాలు లేని కీలక నాయకత్వాన్ని ఒకే వేదికపైకి తీసుకురావడమే లక్ష్యంగా ఐఎఫ్‌బీని రాజకీయ వాహనంగా ఎంచుకున్నారని పరిశీలకులు విశ్లేషిస్తున్నారు.

### కాంగ్రెస్ నుంచి కీలక నేతల వలస... సింహం వైపు భారీ షిఫ్ట్

అధికార కాంగ్రెస్ పార్టీలో టికెట్ల కోసం తీవ్రమైన పోటీ నెలకొంది. పార్టీకి సుదీర్ఘకాలంగా సేవ చేసిన పలువురు నేతలకు టికెట్ దక్కకపోవడంతో, వారు ఐఎఫ్‌బీ సింహం గుర్తుపై బరిలోకి దిగారు.కాంగ్రెస్ పార్టీ నుంచిమాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ జడల సురేందర్ -- 23వ వార్డు, ఎమ్మెల్యే ప్రధాన అంశాల తిరుమలరావు -- 13వ వార్డుకాజా -- 30వ వార్డుషంషీ బేగ్ -- 26వ వార్డుకుక్క శ్రావణ్ -- 26వ వార్డుగణపతి రాజేష్ -- 20వ వార్డుబండారు సునీల్ -- 21వ వార్డుఇండియన్ ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ తరఫున బరిలోకి దిగారు. వీరంతా కాంగ్రెస్‌లో కీలకంగా పనిచేసిన నాయకులే కావడంతో, ఇది కేవలం పార్టీ మార్పుగా కాకుండా ఓటు బ్యాంకు మార్పుగా రాజకీయ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

బీఆర్ఎస్ నుంచీ ఎదురుదెబ్బ... మాజీ కౌన్సిలర్ ఎంట్రీ

కాంగ్రెస్‌తో పాటు బీఆర్ఎస్ (టీఆర్ఎస్) నుంచి కూడా కీలక పరిణామం చోటు చేసుకుంది.బీఆర్ఎస్ పార్టీకి చెందిన మాజీ కౌన్సిలర్ మరి పెల్లి జలజ భర్త సతీష్ ఆ పార్టీని వీడి సింహం గుర్తుతో ఎన్నికల బరిలో నిలవడం బీఆర్ఎస్ శిబిరంలో కలకలం రేపుతోంది.

### బీజేపీ కోటలోనూ ముందే చీలిక... కొలిపాక కుటుంబం ఎంట్రీ..

### బీజేపీ పార్టీలో కూడా కీలక చీలికలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

బీజేపీలో కీలకంగా వ్యవహరించిన కొలిపాక శ్రీనివాస్, ఆయన సోదరులు సంపత్, చిరంజీవి ముందుగానే కల్వకుంట్ల కవితతో మంతనాలు జరిపి ఐఎఫ్‌బీ తరఫున కౌన్సిలర్ అభ్యర్థులుగా బరిలోకి దిగారు.అలాగే బీజేపీ నుంచి కనకరాజు భార్య కూడా ఐఎఫ్‌బీ తరఫున ఎన్నికల బరిలోకి దిగడం బీజేపీకి మరో ఎదురుదెబ్బగా మారింది.

### చైర్మన్ అభ్యర్థి ముందే ప్రకటన... కవిత స్పష్టమైన సంకేతం

మున్సిపల్ ఎన్నికలకు ముందే కొలిపాక శ్రీనివాసును చైర్మన్ అభ్యర్థిగా కల్వకుంట్ల కవిత ప్రకటించడం రాజకీయంగా కీలక పరిణామంగా మారింది.దీంతో ఐఎఫ్‌బీ కేవలం పోటీలో నిలిచిన పార్టీ కాకుండా, పాలనా లక్ష్యంతో ముందుకెళ్తున్న శక్తిగా అవతరిస్తోందన్న సంకేతాలు స్పష్టమయ్యాయి.

### ఓటు చీలికా... లేక కొత్త రాజకీయ శక్తియా?

ప్రస్తుతం పెద్దపల్లి రాజకీయాల్లో ప్రధాన చర్చ

సింహం గుర్తు ఓటును చీల్చుతుందా? లేక కొత్త రాజకీయ శక్తిగా అవతరిస్తుందా? అన్నదే.పలువురు ఐఎఫ్‌బీ అభ్యర్థులు తమ తమ వార్డుల్లో నేరుగా గెలుపు పోరులో ఉండటంతో, కాంగ్రెస్--బీఆర్ఎస్ లెక్కలు పూర్తిగా తారుమారు అవుతున్నాయని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.

### పెద్దపల్లి రాజకీయాల్లో కొత్త అధ్యాయంసింహం గర్జనతో కాంగ్రెస్‌కు ఎదురుదెబ్బ తప్పదా?

బీఆర్ఎస్ బలహీనతలు బహిర్గతమవుతాయా? ఐఎఫ్‌బీ చరిత్రాత్మక ఫలితం సాధిస్తుందా?అన్న ప్రశ్నలకు సమాధానం పోలింగ్ రోజే తేలనుంది.మొత్తానికి పెద్దపల్లి మున్సిపల్ ఎన్నికలు కవిత వ్యూహంతో, సింహం ఎంట్రీతో రాజకీయ చరిత్రలో కొత్త అధ్యాయంగా మారుతున్నాయి.



### విద్యార్థుల ప్రతిభను వెలికి తీసేందుకు మిషన్

# 10 క్లాస్ గొప్ప కార్యక్రమం తహసిల్దార్ దిరాజ్ కుమార్

ఓదెల/ పెద్దపల్లి ఫిబ్రవరి 03(అక్షరం న్యూస్ )

ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి విద్యార్థులను ప్రోత్సహించే ఉద్దేశంతో శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ చేపట్టిన మిషన్ 10వ తరగతి గొప్ప కార్యక్రమం అని ఓదెల తహసిల్దార్ దిరాజ్ కుమార్ అన్నారు. మంగళవారం తహసిల్దార్ కార్యాలయంలో శ్రీరామ్ ఫ్ ఇన్సూరెన్స్ ఆధ్వర్యంలో మిషన్ 10వ తరగతి చదువు కో తెలంగాణ పోస్టర్ను కరీంనగర్ డివిజన్ మేనేజర్ గుర్రం శివకుమార్ తో కలిసి ఆవి ష్కరించారు.ఈ సందర్భంగా తహసిల్దార్ ధీరజ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వపాఠశాలల విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించేందుకు శ్రీరా మ్ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ చేపట్టిన మిషన్ 10వ తర గతి గొప్ప కార్యక్రమం అని కొనియాడారు. చదువుతోనే స మాజంలో మార్పు సాధ్యమవుతుందని ప్రతిభావంతు లైన విద్యార్థులకు ఇటువంటి కార్యక్రమాలు పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకుత్సాహాన్ని అందిస్తాయని ఆయన తెలిపారు. ఈకా ర్యక్ర మం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా రూ.2.2 కోట్ల నగదు బహు మతులను




విద్యార్థులకు అందజేయనున్నారు.మొదటి స్థానాన్ని పొందిన విద్యార్థికి రూ.5 లక్షలు 2వ స్థానంవిద్యార్థికిరూ 3 లక్షలు ప్రతి జిల్లా టాపర్ కురూ 2 లక్షలు 119 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ప్రతి నియోజకవర్గ టా పర్కు రూ. 1 లక్షచొప్పున అలాగే 612 మండలాల్లో మ ండల టాపర్ కు రూ10 వేల చొప్పున నగదు బహుమ తులు అందజేయనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోని ప్ర భుత్వ పాఠశాలల్లో 2026 మార్చిలో జరిగే 10వ తరగతి పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు మాత్రమే వ ర్తిస్తుందనితెలిపా రు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకొ ని ముందుకు వెళ్లాలని ఆయన కోరారు. కార్యక్రమంలో శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కరీంనగర్ బ్రాంచ్ మేనేజర్ పిట్టల శివకుమార్ డెవలప్మెంట్ ఆఫీసర్ గుండేటి మధు యాదవ్ షబీర్ సేల్స్ ఆఫీసర్స్ పని సుదర్శన్ ముదిరాజ్ గుండేటి అరవింద్ కనకి రెడ్డి సూర్యనారాయణ తీగల సదానందం ఐరెడ్డి కిషన్ రెడ్డి చింతం వెంకటస్వామి తోపాటు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ఎగ్జిక్యూటివ్ లు మహేందర్ ప్రశాంత్ తో పాటు తదితరులు పాల్గొన్నారు

# పంట ఉత్పత్తుల కొనుగోలుకు అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలి

- **జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



మంచిర్యాల జిల్లా /నస్పూర్ /ఫిబ్రవరి 3/అక్షరం న్యూస్–

జిల్లాలో వరి ధాన్యం, పత్తి పంటల కొనుగోలు కొరకు అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అధికారులను ఆదేశించారు. మంగళవారం నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్యతో కలిసి జిల్లా పౌరసరఫరాలు, వ్యవసాయ, సహకార శాఖల అధికారులు, మార్కెట్ కమిటీ ప్రతినిధులు, మెప్మా అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం వరి ధాన్యం, పత్తి పంటల కొనుగోలు కోసం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధరతో పంటను కొనుగోలు చేస్తుందని తెలిపారు. జిల్లాలో పత్తి పంట దిగుబడిని అంచనా వేసి, దానికి అనుగుణంగా కొనుగోలు కేంద్రాలు, అవసరమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు. వ్యవసాయ విస్తరణ అధికారులు రైతులకు ముందుగానే టోకెన్లు జారీ చేసి, ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంతంగా కొనుగోలు ప్రక్రియ జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలో సుమారు 1 లక్ష 23 వేల ఎకరాల్లో పత్తి సాగు చేసే అవకాశం ఉందని, దానికి అనుగుణంగా సుమారు 2 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి వచ్చే అవకాశం ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలోని రైస్ మిల్లులకు సుమారు 1 లక్ష మెట్రిక్ టన్నుల సామర్థ్యం ఉన్నట్లు తెలిపారు. రైతుల వద్ద నుంచి ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరకు పంట ఉత్పత్తులను కొనుగోలు చేసి, సకాలంలో సంబంధిత రైతుల ఖాతాల్లో నగదు జమ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పంట ఉత్పత్తుల కొనుగోలు కోసం ఏర్పాటు చేసే కేంద్రాల్లో నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మౌలిక సదుపాయాలు కల్పించాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో టార్పాలిన్లు, గోనె సంచులు, తేమ కొలిచే పరికరాలు, తూకం యంత్రాలు అవసరమైన మేర అందుబాటులో ఉంచాలని, హమాలీల సంఖ్య కూడా తగినంతగా ఉండేలా పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉండాలని సూచించారు. అలాగే రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను అర్హత గల రైతులందరికీ అందేలా కృషి చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి బ్రహ్మారావు, జిల్లా మేనేజర్ శ్రీకళ, జిల్లా సహకార అధికారి, జిల్లా మార్కెటింగ్ అధికారి షహబుద్దీన్‌తో పాటు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వసతి గృహ విద్యార్థులకు మెరుగైన విద్య అందించాలి

- **ఐటీడీఏ ఉట్నూర్ ప్రాజెక్టు అధికారి యువరాజ్ మార్మాట్**



మంచిర్యాల జిల్లా /మంచిర్యాల /ఫిబ్రవరి 3 /అక్షరం న్యూస్–

ఆశ్రమ పాఠశాలల్లో చదువుతున్న వసతి గృహ విద్యార్థులకు నాణ్యమైన, మెరుగైన విద్య అందించాలని సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ (ఐటీడీఏ) ఉట్నూర్ ప్రాజెక్టు అధికారి యువరాజ్ మార్మాట్ అన్నారు. మంగళవారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని గిరిజన ఆశ్రమ పాఠశాల (బాలికలు), లక్షెట్టిపేట, జన్నారం గిరిజన ఆశ్రమ పాఠశాలలు (బాలురు)లను ఆయన సందర్శించి విద్యార్థులకు అందుతున్న విద్య, వైద్యం, భోజనం, ఇతర మౌలిక సదుపాయాలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడిన యువరాజ్ మార్మాట్ పాఠశాలలు, వసతి గృహాల్లో నెలకొన్న సమస్యలు, మెనూ ప్రకారం భోజనం పంపిణీ, ఆహారం రుచి, మెనూ అమలు పరిస్థితులను తెలుసుకున్నారు. తరగతి గదుల్లోకి వెళ్లి విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధించి వారి అభ్యాసన సామర్థ్యాలను పరిశీలించారు. అలాగే విద్యార్థులకు వండిన ఆహారం రుచిని పరీక్షించి, కంప్యూటర్ ల్యాబ్‌ను పరిశీలించారు. ఆరోగ్య కార్యకర్తలతో ఐటీడీఏ పల్స్ యాప్ పని తీరుపై ఆరా తీసిన ఆయన, యాప్‌లో ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ప్రతిరోజూ మెనూ ప్రకారం పోషక విలువలు గల ఆహారం అందేలా ప్రిన్సిపాళ్లు, సంక్షేమ అధికారులు, కమిటీ సభ్యులు, వంట సిబ్బంది, పారిశుద్ధ్య, మల్టీపర్పస్ వర్కర్లు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. సబ్జెక్టుల వారీగా విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధన చేయాలని, దోమల ద్వారా వ్యాపించే డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు ప్రబలకుండా వసతి గృహ పరిసరాల్లో నిత్యం పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. ప్రతి రోజు వంటగది, స్టోర్‌రూమ్, త్రాగునీరు, మరుగుదొడ్లు శుభ్రంగా ఉండేలా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రతి విద్యార్థికి చదవడం, రాయడం తప్పనిసరిగా వచ్చేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పని ప్రదేశాల్లో మహిళలను లైంగికంగా వేధిస్తే చట్టపరమైన చర్యలు

- **జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్**



మంచిర్యాల జిల్లా /మంచిర్యాల /ఫిబ్రవరి 3 /అక్షరం న్యూస్–

ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు సహా అన్ని పని ప్రదేశాలలో మహిళలను లైంగికంగా వేధించే వారిపై పోష్ చట్టం--2013 ప్రకారం కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్ ఒక ప్రకటనలో తెలిపారు. మహిళలు లైంగిక వేధింపుల నిరోధక చట్టం (పోష్ యాక్ట్)పై ప్రతి ఉద్యోగి అవగాహన కలిగి ఉండాలని, పని ప్రదేశాలలో మహిళలకు భద్రత, గౌరవం, సమానత్వం కల్పించడమే ఈ చట్టం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ పరిశ్రమలు, వాణిజ్య--వ్యాపార సముదాయాలు, షాపింగ్ మాల్స్, జిన్నింగ్ మిల్లులు తదితర అన్ని పని ప్రదేశాలలో పనిచేసే మహిళలు లైంగిక వేధింపులకు గురైతే నిర్భయంగా అంతర్గత ఫిర్యాదు కమిటీకి ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. పోష్ చట్టం--2013 ద్వారా బాధిత మహిళలకు న్యాయం లభిస్తుందని, ఫిర్యాదు అందిన అనంతరం కమిటీ నిర్దిష్ట కాలవ్యవధిలో విచారణ పూర్తి చేసి తగిన చర్యలు తీసుకుంటుందని, అవసరమైతే పోలీస్ కేసు నమోదు చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. ప్రతి కార్యాలయం, పని ప్రదేశంలో అంతర్గత ఫిర్యాదు కమిటీలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని, మహిళలపై లైంగిక వేధింపుల నివారణకు అందరం సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. మహిళలపై లైంగిక వేధింపుల నివారణ చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేసేందుకు జిల్లా మహిళా సాధికారత కేంద్రం ద్వారా విస్తృత స్థాయిలో చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. పోష్ చట్టం ఉద్దేశం, అంతర్గత ఫిర్యాదు కమిటీ హక్కులు, ఫిర్యాదు విధానం, కమిటీ నిర్మాణం, బాధ్యతలపై అధికారులు, ఉద్యోగులకు స్పష్టమైన అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. కమిటీ వివరాలను నిర్దిష్ట ఫారమ్ ద్వారా సేకరించి, సంబంధిత సమాచారాన్ని షీ బాక్స్ పోర్టల్‌లో నమోదు చేస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలో ఇప్పటివరకు వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలలో మొత్తం 47 అంతర్గత ఫిర్యాదు కమిటీలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇందులో జిల్లా స్థాయి ప్రభుత్వ కార్యాలయాలలో 30, ఉప జిల్లా స్థాయి కార్యాలయాలలో 16, ప్రైవేట్ సంస్థలు, షాపింగ్ మాల్స్, దుకాణాలలో 1 కమిటీ పనిచేస్తున్నట్లు వివరించారు. మిగిలిన ప్రైవేట్ సంస్థలు తమ సంస్థల్లో కమిటీలను ఏర్పాటు చేసి జిల్లా సంక్షేమ శాఖ కార్యాలయం, షీ బాక్స్ పోర్టల్‌లో తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని సూచించారు. పోష్ చట్టం సమర్థవంతంగా అమలైతే మహిళలకు పని ప్రదేశాలు మరింత సురక్షితంగా మారుతాయని, ప్రతి మహిళ తన హక్కులను తెలుసుకొని ధైర్యంగా ముందుకు రావాలని జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్ కోరారు.

## కరెంటు షాక్‌తో వ్యక్తి మృతి

జగిత్యాల /మెట్ పల్లి/ ఫిబ్రవరి 3/ అక్షరం న్యూస్:

మల్లాపూర్ మండలం ధర్మారం గ్రామానికి చెందిన దండే నరసింహులు (46) జీవనోపాధి నిమిత్తం గత కొన్ని రోజులుగా పశువులను కాచుకుంటూ వేంపేట గ్రామంలో నివసిస్తున్నాడు. సోమవారం ఉదయం సమయంలో చేపలు పట్టేందుకు వేంపేట గ్రామ శివారులోని వాగుకు వెళ్లాడు. ఈ క్రమంలో కరెంటు వైర్ ఉపయోగించి చేపలు పట్టే ప్రయత్నం చేస్తుండగా ప్రమాదవశాత్తు కరెంటు షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందాడు.

మృతుని భార్య దండే నర్సు (35) ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు వేంపేట సబ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పి. కిరణ్ తెలిపారు.



## జనగామ జిల్లాలోకి ప్రవేశించిన పెద్దపులి...



జనగామ జిల్లా/ రఘునాథపల్లి /( అక్షరం న్యూస్ ) ఫిబ్రవరి03:

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల కొలనుపాక గ్రామం మీదుగా పెద్దపులి జనగామ జిల్లాలోకి ప్రవేశించినట్లు అందుతున్న సమాచారం అటవీ శాఖ, పోలీసుశాఖ అధికారులను అప్రమత్తం చేసింది. వన్యప్రాణుల కదలికల పట్ల అప్రమత్తంగా ఉండటం ప్రాధాన్యత. అటవీ శాఖాధికారులు ప్రస్తుతం పులి పాదముద్రలను సేకరించి, దాని కదలికలను ట్రాక్ చేస్తున్నారు. జనగామ జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు కోరారు

## తెలుగువరం గ్రామంలోనర్సరీని ప్రారంభించిన..సర్పంచ్ భూక్య కాళోజీ



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 3/ తల్లాడ (అక్షరం న్యూస్)

తల్లాడ మండల పరిధిలోని తెలగవరం గ్రామంలో సర్పంచ్ భూక్యా కాళోజీ చేతుల మీదుగా నూతన నర్సరీని భూమిపూజ చేసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ సీజన్ లో గ్రామానికి ఉపయోగపడే మొక్కలను పెంచేందుకు చర్యలు తీసుకోవాలని సెక్రటరీ ఆయన సూచించారు. నర్సరీలో పెంచే మొక్కలకు నీటి సౌకర్యం అనువుగా ఉండే విధంగా చూడాలని, మొక్క రక్షణకు కాంపౌండ్ ను పటిష్ట పరచాలని, ప్రతినిత్యం మొక్కపై ప్రత్యేక పర్యవేక్షణ ఉండాలని మొక్కపోషణకు ప్లాంట్ మేనేజ్మెంట్ విధానాన్ని అవలంబించాలని, సస్యరక్ష చర్యలను విధిగా పాటించాలని ఆయన పంచాయతీ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ కోటయ్య, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్ సునీత, కాంగ్రెస్ పార్టీ మండల యూత్ ఉపాధ్యక్షుడు వారాల అజయ్, గ్రామపంచాయతీసిబ్బంది గాంధీ, బాబు, గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు.

## దోమల నియంత్రణకు చర్యలు చేపట్టిన కేజీ సిరిపురం సర్పంచ్ శెట్టిపల్లి శ్రీనివాస్..

- గ్రామ ప్రజల శ్రేయసే నా లక్ష్యం..
- గ్రామ వాడ వాడ ఫాగింగ్ మిషన్ తో
- ఫాగింగ్ చేయించిన సర్పంచ్..



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 3/ వైరా (అక్షరం న్యూస్)

ఖమ్మం జిల్లా కేజీ సిరిపురం గ్రామ ప్రజలు పంచాయతీ ఎన్నికలలో అత్యధిక మెజార్టీతో గ్రామ ప్రజలు శెట్టిపల్లి శ్రీనివాసరావుని గ్రామ ప్రజలు ఆదరించి గెలిపించుకున్నారు. గ్రామ ప్రజల శ్రేయసే నా లక్ష్యం అనే భావనతో సర్పంచ్ శెట్టిపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వీధుల వారీగా దోమల మందు పిచికారి చేయించారు. ఈ సందర్భంగా సర్పంచ్ శెట్టిపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ గ్రామ పంచాయతీలో ముమ్మర పారిశుద్ధ్య పనులు చేపడుతున్నామని, పరిసరాలను మాతో పాటు, గ్రామ ప్రజల భాగస్వామ్యంతోనే పారిశుద్ధ్యం వైపు అడుగులు వేస్తున్నామని, రోడ్లన్నీ పరిశుభ్రంగా ఉండాలి అంటే ప్రజల యొక్క భాగస్వామ్యం ముఖ్యమని, ప్రజలందరూ సహకరించి పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉండే విధంగా దోమల బారి నుండి మనం రక్షించుకోవాలంటే మన ఇంటి చుట్టూ పరిసరాలను, పరిశుభ్రంగా చూసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## అభ్యర్థుల చేతికి 'బీ-ఫామ్'.. ప్రచారానికి 'శ్రీకారం'.

- ఏదులాపురం మున్సిపల్ పోరులో 'హస్తం' దూకుడు..
- బీ-ఫామ్‌లు అందజేసి...అభ్యర్థులకు దిశానిర్దేశం చేసిన మంత్రి పొంగులేటి..



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 3 (అక్షరం న్యూస్)

ఏదులాపురం : ఏదులాపురం మున్సిపాలిటీ ఎన్నికల సమరంలో కాంగ్రెస్ పార్టీ కీలక ఘట్టాన్ని పూర్తి చేసింది. తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మంగళవారం అభ్యర్థుల చేతికి లిబీ-ఫామ్‌లి లు అందజేశారు. దీంతో మున్సిపల్ కోటపై 'హస్తం' జెండా ఎగురవేయడమే లక్ష్యంగా ప్రచార పర్వం ఊపందుకుంది.

### గెలుపే లక్ష్యంగా గడప గడపకూ..

బీ-ఫామ్‌లు అందుకున్న అభ్యర్థులు వెంటనే ఎన్నికల అధికారులకు నామినేషన్లు సమర్పించాలని మంత్రి సూచించారు. "అధికారికంగా బీ-ఫామ్‌లు అందాయి.. ప్రభుత్వ ప్రజారంజక పాలనను, అమలు చేస్తున్న గ్యారంటీలను వివరించి ఓటర్ల ఆశీస్సులు పొందాలని పిలుపునిచ్చారు.

### క్లీన్ స్వీపే టార్గెట్!..

వార్డుల వారీగా కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ, ప్రత్యర్థుల వ్యూహాలను చిత్తు చేయాలని మంత్రి దిశానిర్దేశం చేశారు. ఏదులాపురంలోని అన్ని వార్డుల్లోనూ కాంగ్రెస్ అభ్యర్థులు విజయకేతనం ఎగురవేస్తారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. మంత్రి చేతుల మీదుగా బీ-ఫామ్‌లు అందుకున్న అభ్యర్థులు రెట్టింపు ఉత్సాహంతో ప్రచార క్షేత్రంలోకి అడుగుపెట్టారు.

## అప్పుడు అరాచకం.. ఇప్పుడు ఆరాటం..

- నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చి.. ఇందిరమ్మ ఇళ్లు కట్టించి ఇచ్చే బాధ్యత నాదే..
- గత పాలకుల నిర్లక్ష్యంపై మంత్రి పొంగులేటి నిప్పులు..
- ఏదులాపురం మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో హామీల వర్షం..



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 3 (అక్షరం న్యూస్)

ఏదులాపురం : "అధికారంలో ఉన్న పదేళ్లు నిరుపేదల ఇళ్ల స్థలాల గురించి పట్టించుకోకుండా అరాచకంగా వ్యవహరించిన వారు... నేడు ఎన్నికలు రాగానే ఓట్ల కోసం ఆరాటపడుతున్నారు" అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి బీఆర్ఎస్ పార్టీ పై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మంగళవారం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 7, 8, 9, 12, 13 వార్డుల్లో నిర్వహించిన ఎన్నికల ప్రచార రోడ్ షోలో ఆయన పాల్గొని విపక్షాల తీరుపై నిప్పులు చెరిగారు. గత పాలకులు పేదల సొంతింటి కలను నిర్లక్ష్యం చేశారని, ఆనాడు అర్హులైన వారికి స్థలాలు ఇవ్వకుండా వంచించారని ఆయన మండిపడ్డారు.

### సొంతింటి కలను నెరవేరుస్తాం

ఈ సందర్భంగా జరిగిన సభల్లో మంత్రి పొంగులేటి ప్రజలకు కీలక భరోసా ఇచ్చారు. ఇళ్ల స్థలాలు ఇచ్చే మంత్రిని కూడా నేనేనని, ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే అర్హులైన ప్రతి నిరుపేదకు ఇళ్ల స్థలాలు ఇచ్చి, వాటిలో ఇందిరమ్మ ఇళ్లు కూడా కట్టించి ఇచ్చే బాధ్యత తనదేనని స్పష్టం చేశారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా మొదటి విడతలో 4.5 లక్షల ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చామని, ఏప్రిల్ నుంచి వరుస విడతల్లో ప్రతి పేదవాడికి పక్కా ఇల్లు నిర్మించి ఇచ్చే వరకు విశ్రమించనని హామీ ఇచ్చారు.

### సంక్షేమ పథకాలతో పేదల చెంతకు

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ఇప్పటికే 200 యూనిట్ల ఉచిత విద్యుత్, సన్న బియ్యం వంటి పథకాలతో పేదలకు అండగా నిలుస్తోందని మంత్రి వివరించారు. ఏదులాపురం మున్సిపాలిటీని ఒక రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతామని, వార్డుల్లో పెండింగ్‌లో ఉన్న రోడ్లు, డ్రైన్ల పనులను వేసవి లోపే పూర్తి చేస్తామని భరోసా ఇచ్చారు. తనను అసెంబ్లీ ఎన్నికల్లో దీవించినట్టే, ఏదులాపురం మున్సిపాలిటీ బరిలో పోటీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాల్సిందిగా కోరారు.



# ప్రచార హోరు.. కాంగ్రెస్ జోరు..

- ఏదులాపురంలో 'హస్తం' దూకుడు.. ఇంటింటికీ పొంగులేటి ప్రసాద్‌రెడ్డి

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 3 (అక్షరం న్యూస్)

ఏదులాపురం : మున్సిపల్ ఎన్నికల ప్రచార పర్వంలో కాంగ్రెస్ పార్టీ అగ్రశ్రేణి శ్రేణులు సుడిగాలి పర్యటనలతో దూసుకుపోతున్నాయి. మంగళవారం సాయంత్రం 18, 19 వార్డుల్లో నిర్వహించిన ప్రచార కార్యక్రమం రాజకీయ వేడిని రాజేసింది.



### రోడ్ షోకు అపూర్వ స్పందన..

ముఖ్య నేత పొంగులేటి ప్రసాద్‌రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ శ్రేణులు నిర్వహించిన రోడ్ షోకు ప్రజల నుంచి అపూర్వ స్పందన లభించింది. 18వ వార్డు



అభ్యర్థిని పందూరి అరుణ, 19వ వార్డు అభ్యర్థిని మాలాది శిరీష గెలుపును ఆకాంక్షిస్తూ బారుగూడెం, గొల్లగూడెం ప్రాంతాల్లో ప్రసాద్‌రెడ్డి విస్తృతంగా పర్యటించారు.

### సంక్షేమ పథకాలే విజయ సూత్రం..

గడప గడపకూ వెళ్తూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరిన రెండేళ్లలోనే పేదలకు అండగా నిలిచే అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టామని, అదే స్ఫూర్తితో మున్సిపాలిటీని తీర్చిదిద్దుతామని భరోసా ఇచ్చారు.

### పట్టణ ప్రగతి కాంగ్రెస్‌తోనే సాధ్యం..

అధికార పార్టీ అభ్యర్థులను గెలిపిస్తేనే పట్టణ ప్రగతి మరింత వేగవంతం అవుతుందని ఆయన స్పష్టం చేశారు. ఫిబ్రవరి 11న జరిగే ఎన్నికల్లో హస్తం గుర్తుపై ఓటు వేసి అభ్యర్థులను భారీ మెజారిటీతో విజయతీరాలకు చేర్చాలని పిలుపునిచ్చారు.

### విజయీభవ.. కార్యకర్తల ధీమా

ప్రచారంలో భాగంగా యువత, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని అభ్యర్థులకు ఘనస్వాగతం పలికారు. ఈ ప్రచార జోరు చూస్తుంటే ఏదులాపురంలో హస్తం జెండా ఎగరడం ఖాయమని పార్టీ కార్యకర్తలు ధీమా వ్యక్తం చేస్తున్నారు.



# ఇంగ్లీషు భాషా పరిజ్ఞానం పెరిగేలా ఎవ్రీ చైల్డ్ రీడ్స్ అమలు

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో నాణ్యమైన పౌష్టికాహారం అందించాలి..
- 1 నుంచి 5వ తరగతి విద్యార్థులకు రీడింగ్ స్కిల్స్ పెంపుపై ప్రతిరోజు గంట సమయం కేటాయింపు.
- వైరా మండలం పాలడుగు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఎవ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమ అమలును తనిఖీ చేసి, విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసిన జిల్లా కలెక్టర్

ఖమ్మం /6 స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 3 (అక్షరం న్యూస్)

పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు ఇంగ్లీష్ భాషా పరిజ్ఞానం మెరుగుపర్చి, రీడింగ్ స్కిల్స్ పెంపొందేలాగా ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. వైరా మండలం పాలడుగు గ్రామంలోని ప్రభుత్వ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో నిర్వహిస్తున్న ఎవ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం అమలును జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. తరగతి గదులను తిరుగుతూ విద్యా బోధనను పరిశీలించారు. మూడవ, నాలుగు తరగతి గదులలో విద్యార్థులను ప్రత్యేకంగా అందించిన రైమ్స్ ఎలావున్నాయి, అని అడిగారు. బోర్డు పై ఇంగ్లీషు అక్షరాలు, పదాలు, పద్యాలు వ్రాసి వాటియొక్క ఉచ్చారణ, అర్థం చేసుకుంటూ, తిరిగి చెప్పగలుగుతున్నారా, ధ్వనులను బట్టి ఇంగ్లీష్ పదాలను గుర్తిస్తున్నారా అని అడిగి విద్యార్థుల సామర్థ్యాన్ని కలెక్టర్ పరిశీలించారు. ముందుగా పాఠశాల ఆవరణలోని కిచెన్ లో వండిన అన్నం, కూరలను కలెక్టర్ పరిశీలించారు. భోజనంలో నాణ్యతను తప్పనిసరిగా పాటించాలని, విద్యార్థులకు పోషకాహారం అందేలా చూడాలని సూచించారు. పాఠశాల పిల్లలతో కలిసి కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మధ్యాహ్న భోజనం చేశారు. భోజనం మంచిగా ఉంటుందా, కోడిగుడ్డు మెనూ ప్రకారం పెడ్డుతున్నారా, కూరలు రుచిగా ఉంటున్నాయా అని ఆరా తీశారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూలి జిల్లాలోని ప్రతి విద్యార్థికి చదివే సామర్థ్యం కల్పించాలనే లక్ష్యంతో ప్రత్యేకంగా ఎవ్రీ చైల్డ్ రీడ్స్ అనే కార్యక్రమాన్ని ప్రారంభించామని అన్నారు. విద్యా ప్రమాణాల పెంపుదలతో విద్యార్థులకు మంచి భవిష్యత్తు లభిస్తుందన్నారు. విద్యార్థులకు ముందుగా చదవడం, చదివింది అర్థం చేసుకోవడం అనే నైపుణ్యాలు రావడం చాలా కీలకమని అన్నారు. ఒక విద్యార్థికి చదివే సామర్థ్యం అందిస్తే జీవితాంతం ఉపయోగ పడుతుందని, విద్యార్థుల చదివే సామర్థ్యం పెంపు చేయడం కోసం చేపట్టిన ఎవ్రీ చైల్డ్ రీడ్స్ అమలుకు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధపెట్టి బోధన అందించాలని సూచించారు. ప్రతి రోజు విద్యార్థి గంట సేపు చదివే సామర్థ్యంపై అభ్యాసన చేసేలా సాంకేతిక పరిజ్ఞానంతో ఒక బుక్ లెట్ తయారు చేయడం జరిగిందని అన్నారు. బుక్లెట్ లో ఉన్న అంశాలను తూ.చ. తప్పకుండా ఉపాధ్యాయులు ఫాలో అవుతూ పిల్లలు చదివే సామర్థ్యం పెంపొందేలా కృషి చేయాలని అన్నారు. ఎవ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమ పర్యవేక్షణకు ఒక యాప్ తయారు చేశామని, దీనిని యూ.డి.ఐ.ఎస్. తో అనుసంధానం చేసినట్లు, ప్రతి బుధవారం విద్యార్థి రీడింగ్ స్కిల్స్ ఏ స్థాయిలో ఉన్నాయో అక్షరాలు, పదాలు, వ్యాఖ్యలు అప్ డేట్ మాత్రం చేయాలని అన్నారు. ఆంగ్ల అక్షరాలను ఫోనెటిక్ సౌండ్ తో సహా నేర్పేలా కోర్సు డిజైన్ చేశామని అన్నారు. ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ పెడితే ఎవ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం పరిపూర్ణంగా అమలు చేయవచ్చని, ప్రతి విద్యార్థి కనీసం ఒక పేరాగ్రాఫ్ చదివి అర్థం చేసుకునే స్థాయికి చేరుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమం ప్రతి రోజు పాఠశాల సమయాల్లోనే ప్రాథమిక తరగతి విద్యార్థులకు అమలు చేయాలని అన్నారు. పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరిగేలా తల్లిదండ్రులతో సంప్రదింపులు జరిపి అవగాహన కల్పించాలన్నారు. మధ్యాహ్నం భోజనంలో సన్నబియ్యం వాడాలని, వంటకాల కోసం గ్యాస్ సిలిండర్ లను ఉపయోగించాలని, ప్రభుత్వ మెను ప్రకారం రోజువారి వంటకాలు ఉండే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అనంతరం అంగన్వాడీ కేంద్రంను కలెక్టర్ సందర్శించారు. చిన్న పిల్లలకు అందించే కోడిగుడ్డు, పోషక ఆహారం నాణ్యతను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వైరా తహసీల్దార్ సురేష బాబు, మండల విద్యా అధికారి కె. వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు దయాకర్ రావు, రమేష్, శ్రీదేవి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





## అక్షరం దినపత్రిక కేలండర్ ను ఆవిష్కరించిన వైరా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఏ. వరప్రసాద్

ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ వైరా, ఫిబ్రవరి 3 (అక్షరంన్యూస్)

అక్షరం దినపత్రిక 2026 నూతన క్యాలెండర్ ను



వైరా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఏ. వరప్రసాద్ మంగళవారం ఆవిష్కరించారు. అక్షరం దినపత్రిక ఖమ్మం జిల్లా స్టాఫ్ రిపోర్టర్ దేవబత్తిని సీతారాములు ఆధ్వర్యంలో ఈ క్యాలెండర్ ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్యఅతిథిగా హాజరైన క్యాలెండర్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 10 ఏళ్ల కు పైగా పత్రిక రంగంలో విస్తృత సేవలు అందిస్తున్న పత్రిక యాజమాన్యానికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రానున్న రోజుల్లో కూడా పత్రిక దినదిన అభివృద్ధి చెంది ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం సీతారాములు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వరప్రసాద్ ను జ్ఞాపకం అందించి శాలువా తో సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో జీ తెలుగు రిపోర్టర్ వెన్నపూస వీరారెడ్డి, కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు, హోంగార్డు అలీ, రవాణా శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## బీ-ఫామ్ కొనలేక మున్సిపల్ కౌన్సిలర్ అభ్యర్థుల తంటాలు

- నమ్మిన పార్టీ నాయకులను పక్కన పెట్టిన వైనం
- గత సర్పంచ్ ఎన్నికల్లోనూ ఇదే కలవరం.




జగిత్యాల /మెట్ పల్లి/ ఫిబ్రవరి 3/అక్షరం న్యూస్:

మున్సిపల్ ఎన్నికల వేళ ప్రధాన రాజకీయ పార్టీల్లో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. ముఖ్యంగా బీ-ఫామ్ (పార్టీ అధికారిక అభ్యర్థిత్వ పత్రం) పొందలేక పలువురు కౌన్సిలర్ ఆశావహులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. పార్టీ కోసం ఏళ్ల తరబడి పనిచేసిన నాయకులను పక్కన పెట్టి, ఆర్థిక బలం ఉన్న వారికే ప్రాధాన్యం ఇస్తున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తలు, ప్రజల్లో గుర్తింపు ఉన్న నాయకులు బీ-ఫామ్ ఆశించి చివరి వరకు ఎదురుచూసినా, చివరకు నిరాశే మిగిలిందని వాపోతున్నారు. కొందరు అభ్యర్థులు భారీ మొత్తాలు ఖర్చు పెట్టలేక బీ-ఫామ్ దక్కించుకోలేకపోయామని, మరికొందరు పార్టీ పెద్దల నిర్ణయాలు పూర్తిగా ఏకపక్షంగా ఉన్నాయని విమర్శిస్తున్నారు. ఈ పరిస్థితి కొత్తది కాదని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. గతంలో జరిగిన సర్పంచ్ ఎన్నికల సమయంలో కూడా ఇలాంటి కలవరం చోటు చేసుకుంది. అప్పటికీ నమ్మిన నాయకులను పక్కన పెట్టి, చివరి నిమిషంలో అభ్యర్థులను మార్చడంతో పార్టీకి నష్టం వాటిల్లిన సందర్భాలు ఉన్నాయని గుర్తుచేస్తున్నారు. ఇప్పటికైనా పార్టీలు నేర్చుకుని, నిజాయితీగా పనిచేసిన నాయకులకు అవకాశాలు ఇవ్వకపోతే, అసంతృప్తుల పెరుగుదలతో పాటు తిరుగుబాటు అభ్యర్థులు బరిలోకి దిగే అవకాశాలు ఉన్నాయని రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతోంది. ఇది చివరికి పార్టీ విజయావకాశాలపై ప్రభావం చూపుతుందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

## పార్టీకి పనిచేయని వారికి కాంగ్రెస్ టికెట్లు

- కష్టపడ్డ కార్యకర్తలకు గుర్తింపు లేదు.
- పట్టణ మాజీ కాంగ్రెస్ అధ్యక్షుడు మహమ్మద్ ఖుతుబోద్దీన్ పాషా.



జగిత్యాల /మెట్‌పల్లి/ఫిబ్రవరి 3/ అక్షరం న్యూస్ :

పట్టణ కాంగ్రెస్ పార్టీలో పార్టీ కోసం నిబద్ధతతో కష్టపడ్డ కార్యకర్తలకు సరైన గుర్తింపు లభించడం లేదని, పార్టీకి ఎలాంటి సేవ చేయని వ్యక్తులకు టికెట్లు ఇవ్వడం ద్వారా ఇది మరోసారి నిరూపితమైందని పట్టణ మాజీ కాంగ్రెస్ అధ్యక్షుడు మహమ్మద్ ఖుతుబోద్దీన్ పాషా ఆవేదన వ్యక్తం చేశారు.

మంగళవారం మెట్‌పల్లిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, తాను గత ముప్పై సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీకి సేవ చేస్తున్నానని తెలిపారు. రాబోయే పట్టణ మున్సిపల్ ఎన్నికల్లో 9వ వార్డు నుంచి కాంగ్రెస్ టికెట్ ఆశించగా, పార్టీకి సంబంధం లేని వ్యక్తికి టికెట్ కేటాయించడం తీవ్ర అన్యాయమని అన్నారు.

పార్టీ కార్యకర్తగా, పట్టణ అధ్యక్షుడిగా కాంగ్రెస్ పార్టీ ఉనికిని కాపాడేందుకు తాను చేసిన సేవలను ఆయన గుర్తు చేశారు. గత పది సంవత్సరాల బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో ప్రతిపక్ష హోదాలో ఉండి ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ధర్నాలు, రాస్తారోకోలు, దీక్షలు నిర్వహించానని తెలిపారు. ఈ క్రమంలో పలుమార్లు అర్ధరాత్రి అరెస్టులు ఎదుర్కొని, పోలీస్ స్టేషన్లలో నిర్బంధించబడ్డానని, పార్టీ కోసం కేసులు కూడా నమోదయ్యాయని పేర్కొన్నారు.

తన స్థానంలో బీ--ఫాం పొందిన వ్యక్తి గతంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులపై రెబల్‌గా పోటీ చేయడమే కాకుండా, ఇతర పార్టీల అభ్యర్థులకు మద్దతు ఇచ్చిన వ్యక్తి అని ఆయన ఆరోపించారు. అలాంటి వ్యక్తికి టికెట్ ఇవ్వడం పార్టీ కష్టపడ్డ కార్యకర్తలను అవమానించడమేనని అన్నారు.

పార్టీ తన సేవలను గుర్తించకపోయినా, తాను కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ఉంటానని స్పష్టం చేసిన పాషా, ఈ ఎన్నికల నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించారు.

## నిబంధనల మేరకు ఎన్నికల విధులు కట్టుదిట్టంగా నిర్వహించాలి...

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- వార్డు అభ్యర్దులకు పారదర్శకంగా ఎన్నికల గుర్తులను కేటాయించాలి...
- అధికారులు ఎన్నికల విధుల పట్ల సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలి..
- వైరా తహసీల్దారు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మున్సిపల్ ఎన్నికల అభ్యరుల గుర్తుల కేటాయింపు ప్రక్రియను తనిఖీ చేసిన జిల్లాకలెక్టర్





ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 3 (అక్షరం న్యూస్)

ఎన్నికల కమిషన్ జారీ చేసిన మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించాలని, నిబంధనల ప్రకారం ఎన్నికల విధులు కట్టుదిట్టంగా నిర్వహించే విధంగా సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో మంగళవారం వైరా తహసీల్దారు కార్యాలయం నందు ఏర్పాటు చేసిన వైరా మున్సిపాలిటీ వార్డు అభ్యర్థుల బీ-పామ్ పరిశీలన, స్వతంత్ర అభ్యర్థుల ఎన్నికల గుర్తుల కేటాయింపు ప్రక్రియను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. అభ్యర్థులు సమర్పించిన నామినేషన్ ప్రతాలు, బీ-ఫామ్ లను క్షుణ్ణంగా పరిశీలించారు. అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని, శాంతియుత వాతావరణంలో ఎన్నికల నిబంధనలను ఖచ్చితంగా పాటిస్తూ చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూఎన్నికల ప్రవర్తన నియమావళికి లోబడి మున్సిపల్ ఎన్నికల్లో ఎలాంటి పొరపాట్లు జరుగకుండా పగడ్బందీగా ఎన్నికలు నిర్వహించుటకు నోడల్ అధికారులు, స్పెషల్ ఆఫీసర్లు, మున్సిపల్ కమిషనర్లు, ఇతర ఎన్నికలకు కేటాయించిన అధికారులందరు సమన్వయంతో పని చేయాలన్నారు. ఎన్నికల అధికారులు క్షేత్ర స్థాయిలో కలిసి పని చేసి మన జిల్లాలో ఎన్నికలు స్వేచ్ఛాయుతంగా జరిగే విధంగా అందరు కలిసి పనిచేయాలని సూచించారు. ఎన్నికలకు కేటాయించిన అధికారులందరు నిబంధనలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో నామినేషన్లు తర్వాత ఉపసంహరణ, రాజకీయ పార్టీ ల బీ-ఫామ్ పరిశీలన చాలా ముఖ్యమైన అంశమని వివరించారు. అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ప్రతి అంశం నిబంధనల ప్రకారం జరిగేలా చూడాలని, నామినేషన్ల అప్పీళ్ళ పరిష్కారం, బీ-ఫామ్ లేని అభ్యర్దులు స్వతంత్ర అభ్యర్థులు గా ప్రకటన, గుర్తుల కేటాయింపు పారదర్శకంగా కేటాయించాలని సూచించారు. ఏలాంటి తొందరపాటు లేకుండా సమన్వయం చేసుకోవాలని తెలిపారు. ఎన్నికల ప్రచార నిమిత్తం ర్యాలీ, సమావేశాల నిర్వహణకు ముందస్తు అనుమతి తీసుకోవాలని, సౌండ్ సెట్, వాహనానికి ప్రత్యేకంగా అనుమతి తీసుకోవాలని, ఎక్కడ కూడా పోటీదారులకు ఒకే రూట్ లో సమావేశాలు, ర్యాలీల నిర్వహణకు అనుమతి జారీ చేయవద్దని అన్నారు. ఎన్నికల్లో ప్రలోభాలకు గురి చేసేందుకు అక్రమంగా నగదు, మద్యం తరలిస్తే పట్టుకుని సీజ్ చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమం లో వైరా తహసీల్దారు సురేష్ బాబు, మున్సిపల్ కమీషనర్ గురులింగం, ఎంపీడీవో తేజావత్ సక్రియ, ఎంఈఓ వెంకటేశ్వర్లు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## తీర్థాల జాతరకు విస్తృతమైన ఏర్పాట్లు చేయాలి...

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- ఫిబ్రవరి 14 నుంచి ఫిబ్రవరి 18 వరకు 5 రోజుల పాటు మహాశివరాత్రి తీర్థాల జాతర నిర్వహణ.
- పారిశుధ్య నిర్వహణను ప్రాధాన్యతగా తీసుకోవాలి..
- భక్తుల కోసం అవసరమైన మేర సహాయక కేంద్రాలు ఏర్పాటు..
- మహాశివరాత్రి సందర్భంగా తీర్థాలలో నిర్వహించు జాతర ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్.





ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 3 (అక్షరం న్యూస్)

ఖమ్మం రూరల్ మండలంలోని తీర్థాల సంగమేశ్వర స్వామి దేవాలయంలో మహా శివరాత్రి సందర్భంగా జాతర నిర్వహణకు విస్తృతంగా ఏర్పాటు చేయాలని, ప్రణాళిక ప్రకారం నిర్దేశించుకున్న పనులను జాతర సమయానికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లోని తన చాంబర్ లో మంగళవారం తీర్థాల మహాశివరాత్రి జాతర ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఫిబ్రవరి 14 నుంచి ఫిబ్రవరి 18 వరకు 5 రోజుల పాటు మహా శివరాత్రి జాతర వేడుకలను అత్యంత వైభవోపేతంగా తీర్థాలలో నిర్వహించేందుకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని, నిర్దేశించుకున్న పనులను జాతర సమయానికి సన్నద్ధ మయ్యే విధంగా వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూలి మహాశివరాత్రి సందర్భంగా దాదాపు నాలుగు లక్షల మంది భక్తులు ఖమ్మం రూరల్ మండలంలోని తీర్థాల గ్రామంలో ఉన్న సంగమేశ్వర స్వామి దేవాలయానికి విచ్చేసి స్వామి వారిని దర్శించుకునే అవకాశం ఉందని, గతం కంటే భక్తులకు మెరుగైన వసతులు కల్పించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని అన్నారు. అవసరమైన మేర పారిశుధ్య కార్మికులను నియమించి ఆలయ ప్రాంగణం, జాతర పరిసరాలను నిరంతరాయంగా శుభ్రం చేస్తూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పారిశుద్ధ్య కార్మికులకు డ్రెస్ కోడ్ ఉండాలని, మండల పంచాయతీ అధికారి పారిశుధ్య కార్యక్రమాలు పర్యవేక్షించాలని కలెక్టర్ అన్నారు. తగినంత బ్లీచింగ్ అందుబాటులో ఉంచాలన్నారు. జాతర సమయంలో, జాతర తర్వాత పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని అన్నారు. జాతర సందర్భంగా ఉన్న 30 టాయిలెట్స్ బ్లాకులను రన్నింగ్ వాటర్ తో సహా అందుబాటులో ఉంచాలని, నిర్వహణ సక్రమంగా ఉండేలా చూడాలన్నారు. భక్తులకు త్రాగునీటి ఇబ్బందులు రాకుండా చర్యలు చేపట్టాలన్నారు. తీర్థాల దేవాలయం వద్ద ఎటువంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని, 24 గంటల నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని కలెక్టర్ తెలిపారు. భక్తుల రద్దీ పెరిగే అవకాశం ఉన్న దృష్ట్యా అవసరమైన మేర బస్సుల సంఖ్య పెంచాలని, రద్దీగా ఉండే రూట్లలో అదనంగా బస్సులు నడపాలన్నారు. దేవస్థానం వద్ద క్యూలైన్లు ఏర్పాటు చేయాలని, స్నాన ఘట్టాల వద్ద రెస్క్యూ బృందాలను ఏర్పాటు చేయాలని, మిషన్ భగీరథ ద్వారా భక్తులకు త్రాగునీటి వసతి కల్పించాలని కలెక్టర్ సూచించారు. జాతర సందర్భంగా వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో 4 ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని, ప్రతి వైద్య శిబిరంలో వైద్యాధికారులు పారామెడికల్ సిబ్బందినీ సరిపోను ఓఆర్ఎస్, అత్యవసర మందులతో అందుబాటులో ఉంచాలని కలెక్టర్ సూచించారు. రెండు 108 వాహనాలు అందుబాటులో ఉంచాలన్నారు. ఫైర్ ఇంజన్ కావాల్సిన పరికరాలు, సిబ్బందితో జాతరలో అందుబాటులో ఉంచాలన్నారు. పటిష్ట బందోబస్తు చర్యలు చేపట్టాలని, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా పార్కింగ్ ఏర్పాట్లు చేయాలని, క్యూలైన్లలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. అన్ని శాఖల అధికారులు సిబ్బంది సహాయ సహకారంతో విధులు నిర్వహించాలని, భక్తులకు ఇబ్బందులు కలకుండా అవసరమైన మేర సైన్ బోర్డులు, ఎంట్రీ, ఎగ్జిట్ బోర్డులు ఏర్పాటు చేయాలని కలెక్టర్ అన్నారు. అన్ని శాఖల అధికారులతో కంట్రోల్ రూం ఏర్పాటుచేయాలని, తప్పిపోయిన, భక్తులకు సూచనలకు మంచి పబ్లిక్ అడ్రస్ సిస్టం ఏర్పాటుచేయాలని అన్నారు. మహాశివరాత్రి జాతరను విజయవంతంగా నిర్వహించేందుకు ఆయా శాఖలకు అప్పగించిన బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహించాలని, గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని భక్తులకు ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా జాతరలో వసతుల కల్పనకు కలెక్టరేట్ నుండి 10 లక్షల రూపాయల చెక్కును ఆలయ ఏవో కు కలెక్టర్ అందజేశారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. రామారావు, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, జిల్లా పంచాయతీ అధికారి రాంబాబు, మిషన్ భగీరథ ఇఇ పుష్పలత, ఖమ్మం రూరల్ మండల తహసీల్దార్ రాంప్రసాద్, తీర్థాల ఆలయ ఏవో కె. వేణుగోపాల్, విద్యుత్ డి ఇ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



Printed, Published and Owned by Shaik Yacoob Pasha, Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Telangana. Printed at SUPHALA AKSHARAM Printers, RNI ref.no PRESS/2026/126/7878/00001375, e-mail: aksharamnewsts@gmail.com, Editor: SHAIK YACOOB PASHA, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609